నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 20, జూన్ 2023
16 పేజీలు



## భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలి

జిల్లాలో 7.50 కోట్ల మొక్కలు నాటాం
హరిత దినోత్సవంలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



16లో...

# చిత్తశుద్ధి ఏది ?

## చెత్త నుండి సంపద తయారీ ఎక్కడ .?

- నీరుగారిన చెత్త నుండి సంపద తయారీ నినాదం
- నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు
- మండలంలోని 16 పంచాయితీలలో నిర్మాణం
- తడి, పొడి చెత్తను వేరు చేయని వైనం
- ఒక్కో షెడ్ నిర్మాణానికి రూ.2.50లక్షలు
- 16 పంచాయితీలకుగాను మంజూరైన రూ.40లక్షలు వృధా


**చింతలపాలెం ప్రభాతవార్త :** చెత్త నుండి సంపద తయారీ అనే నినాదంతో గ్రామాలలో సెగ్రిగేషన్ షెడ్లను ప్రభుత్వం పథకం రూపంలో ప్రవేశ పెట్టింది. కానీ గ్రామ కార్యదర్శుల పర్యవేక్షణ లోపం వలన, గ్రామ సర్పంచ్‌ల నిర్లక్ష్యం వలన ఈ పథకం నీరుగారిపోయిందని అనడంలో అతిశయోక్తి లేదు. చెత్తను వేరుచేయడం, సేంద్రియ ఎరువు తయారు చేయడం కోసం గ్రామపంచాయితీలలో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా మారాయి. చింతలపాలెం మండలంలోని 16 గ్రామ పంచాయితీలలో సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారు. ఒక్కొక్క షెడ్ నిర్మాణానికి రూ.2.50లక్షలు ఖర్చుచే శారు. మండలంలో దాదాపు రూ.40 లక్షలు ఖర్చు చేశారు. ఈ షెడ్‌లలో పొడి చెత్తలో వచ్చిన ప్లాస్టిక్ సంచులు, బాటిల్స్, చెప్పులు, బ్యాగులు, అట్టముక్కలు, దుస్తులు, మెటల్స్‌వంటి వాటిని వేరు చేసి నిల్వ ఉంచడానికి ఏర్పాట్లు

వివరాలు 2లో..



# విద్యాదినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు

- మామిడి తోరణాలతో పాఠశాలల అలంకరణ
- జాతీయ జెండాల ఆవిష్కరణ
- టెన్త్‌లో మండల స్థాయి టాపర్లకు బహుమతుల ప్రధానం





**ప్రభాతవార్త, సూర్యాపేట :** నేటి సమాజంలో ప్రతి ఒక్కరు చదువుకున్నప్పుడే గుర్తింపు లభిస్తుంది. రోజు రోజుకు చదువు ప్రాధాన్యత పెరుగుతుంది. ఎంతో మంది నిరంతరం కష్టపడి అందివచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని క్రమశిక్షణతో చదువుకుని జీవిత ంలో అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారు. ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేస్తున్నారు. చదువుకుని వివిధ రంగాలలో ఉద్యోగాల్లో స్థిరపడి ఆర్థికంగా నిలదొక్కుకుని అందరికీ ఆదర్శంగా నిలిచిన వారెందరో ఉన్నారు. చరిత్రను చదివితే ఎందరో మహానుభావుల జీవితాలు నేటి యువతకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదివించాలనే ఆలోచనకు రావడంతో ప్రభుత్వం కూడా విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. బాల, బాలికలకు రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలను కూడా ప్రారంభించి విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం

2లో...

# కేసిఆర్ ప్రభుత్వాన్ని బంగాళకాతంలో కలపడం ఖాయం : సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

## పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు నకిరేకల్‌లో ఘన స్వాగతం



**నకిరేకల్, ప్రభాతవార్త :** అధికారంతో విర్రవీగుతున్న కేసిఆర్ ప్రభుత్వాన్ని బంగాళకాతంలో కలపడం ఖాయమని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ 120 ఏళ్ళుగా పటిష్టంగా ఉందని కాంగ్రెస్‌ను బంగాళాకాతంలో కలపడం కేసిఆర్ కాదు కదా కేసిఆర్ తాత వల్ల కూడా కాదని ఆయన అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నకిరేకల్‌కు సోమవారం రాత్రి చేరింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలి వచ్చారు. మెయిన్ సెంటర్‌లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. నీళ్ళ, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం లేకుండా చేస్తున్న

2లో...

# జిల్లా పోలీస్ కార్యాలయ భవన నిర్మాణ పనుల పరిశీలించిన మంత్రి

2లో...

# పండుగలా విద్యా దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

ఎంతగానో కృషి చేస్తుందన్నారు. విద్యా రంగంలో వినూత్న మార్పులకు, సంస్కరణలకు శ్రీకారం చుట్టి విద్యారంగ, విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం, అధికారులు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2014 నుండి ఇప్పటి వరకు తెలంగాణ విద్యారంగంలో సాధించిన విజయాలు తెలియజేసేందుకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతి నియోజకవర్గ స్థాయిలో నేడు విద్యా దినోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రాల్లో అత్యంత ఘనంగా విద్యా దినోత్సవం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ముందుగా పాఠశాలలను మామిడి తోరణాలతో అలంకరించారు. పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేయాలి. అన ంతరం నియోజకవర్గ స్థాయిలో జరిగే విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ చేపట్టనున్నారు. విద్యా దినోత్సవం సందర్భంగా రెండు రోజులు ముందుగానే పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు విద్యా దినోత్సవం రోజున బహుమతులు ప్రధానం చేయనున్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో అత్యుత్తమ బోధనను ప్రదర్శించిన ఉపాధ్యాయులను కూడా సన్మానించనున్నారు. పాఠశాలల అభివృద్ధికి కృషి చేసిన ఉత్తమ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ ్లను సన్మానించనున్నారు. 2023 మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సన్మానించి 100 శాతం ఫలితాలను సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సన్మానించేందుకు ఏర్పాట్లు చేశారు. యూనిఫామ్‌లు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయనున్నారు. రీడింగ్ కార్నర్స్, లైబ్రరీలు, డిజిటల్ క్లాస్ రూమ్స్ నేడు జరిగే విద్యా దినోత్సవం సందర్భంగా ప్రారంభిస్తారు. ముఖ్యంగా సర్కారు బడుల్లో సకల సౌకర్యాలు కల్పి ంచేందుకు మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమాన్ని ప్రభుత ్వం అమలు చేసు ్తన్నదని ఈ సందర్భంగా తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమంతో పాఠశాలల్లో సకల సౌకర్యాలు కలిగి విద్యార్థుల సంఖ్య పెరగనుంది. ఉపాధ్యాయులు ఉత్తమ బోధన చేసేందుకు గాను అమలు చేస్తున్న శిక్షణా కార్యక్రమాలను వివరించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఆంగ్ల మాధ్యమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతుంది. నోట్ పుస్తకాలను కూడా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది. సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుంది. ఈ విద్యా సంవత్సరం ఉదయం వేళల్లో విద్యార్థులకు రాగి జావను కూడా ఏర్పాట్లు చేశారు. 1-5వ తరగతి వరకు చదివే విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు సాధించేందుకు గాను తొలిమెట్టు కార్యక్రమ అమలును తెలియజేయనున్నారు. ఈ సంవత్సరం నుండి 6-9వ తరగతి విద్యార్థులకు కూడా అభ్యసన అభివృద్ధి కార్యక్రమం అమలు చేయనున్నారు. 10వ తరగతి చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అభ్యసన దీపికలు అందిస్తున్నారు. దీంతో గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి గ్రేడ్‌లు సాధించారు. ఈ క్రమంలోనే 1-5వ తరగతి విద్యార్థులకు వర్క్‌బుక్స్ అందిస్తున్నారు. పాఠశాలల్లో రీడింగ్ కార్నర్స్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకు గాను పుస్తకాలను సరఫరా చేశారు. పాఠశాల గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివేందుకు ఒక పీరియడ్‌ను కూడా కేటాయించారు. ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సైన్స్ విషయాలు, ప్రయోగాల ద్వారా నేర్చుకునేందుకు వీలుగా ప్రయోగ సామాగ్రిని, ఉపకరణాలను అందిస్తున్నారు. సైన్స్ ప్రయోగశాలలను బలోపేతం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అభ్యున్నతికై విద్యాశాఖ ఎన్నో కార్యక్రమాలను అమలుపరుస్తుంది. దీంతో విద్యార్థులు ఉన్నతమైన విద్యను పొందుతున్నారు. మనమంతా పిల్లల కోసం అనే భావనతో సమిష్టి భాధ్యతగా కలిసి పనిచేస్తే తల్లిదండ్రులు పిల్లల గురించి కనే కలలు సాకారమవుతాయి. పదేళ్లలో విద్యా రంగంలో సాధించిన విజయాలను తెలియజేసేందుకు నేడు విద్యా దినోత్సవాన్ని పండుగలా నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

# వీడిన మిస్టరీ

## ఖర్చులకు డబ్బులు ఇవ్వలేని భార్యను హత్య చేసిన భర్త



చౌటుప్పల్, జూన్ 19 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంలో ఈ నెల 15న భార్యను హత్య చేసిన కేసులో నిందితుడైన భర్తను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను చౌటుప్పల్ ఏసిపి మొగిలయ్య తన కార్యాలయ ఆవరణలో సోమవారం మీడియాకు వివరించారు. హైదరాబాద్‌లోని బాబు జగ్జీవన్ నగర్, మీరాల మండి, చార్మినార్‌కు చెందిన తోకల నగేష్(42), తన భార్య తోకల శోభ(39)తో కలిసి లక్కారంలోని చర్చీ



కాలనీలో నివాసం ఉంటూ పాత టైర్ల వ్యాపారం చేసేవాడు. ఖర్చుల కోసం డబ్బులు ఇవ్వలేని భార్య శోభతో గొడవకు పూనుకున్నాడు. ఆమె మెడకు టవల్ చుట్టి గట్టిగా లాగి చేతితో గొంతు పిసికి, కాలితో గొంతు నొక్కి హత్య చేసి పారిపోయాడు. ఈ విషయంపై చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపగా, హైదరాబాద్‌లోని అతడి నివాసంలో సోమవారం పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. ఈ మేరకు చేసిన నేరాన్ని ఒప్పుకోగా, అతడి నుంచి టవల్‌ను స్వాధీనం చేసుకుని కస్టడికి తీసుకున్నారు. సిసి దేవేంద్ర సింగ్ చౌహాన్, అడిషనల్ సిపి సత్యనారాయణ, డిసిపి రాజేష్ చంద్ర, ఏసిపి మొగిలయ్యల పర్యవేక్షణలో ఇన్స్‌పెక్టర్ దేవేందర్ కేసును ఛేదించారు.

# చిత్తశుద్ధి ఏది ?

మొదటి పేజీ తరువాయి

చేశారు. తడి చెత్త అయిన కూరగాయలు, ఆకుకూరల వ్యర్థాలు, కుళ్లిన మెతుకులు, పండ్లు వంటి వాటి ద్వారా ఎరువుల తయారీకి ప్రత్యేక నిర్మాణాలు చేశారు. చెత్త వేసేందుకు ఇంటింటికి తడి, పొడి చెత్త బుట్టలను అంది ంచి అవగాహన కల్పించారు. గ్రామ పారిశుద్ధ్య కార్మికులు సెగ్రిగేషన్ షెడ్ వద్ద తడి, పొడి చెత్తను వేరు చేసి కేటా యించిన అరలలో వేయాలి. తడి చెత్తలో వానపాములను వదిలి సే ంద్రియ ఎరువులను తయారు చేయాలి. మిగతా సీసాలు, ప్లాస్టిక్ ఇతర వస్తువులను విక్రయించాలి. చెత ్తను కాల్చేస్తున్న వైనం..ఇళ్ల నుండి సేకరించిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా తీసుకుపోయి సెగ్రిగేషన్ షెడ్ల వద్ద బయ ట డంప్ చేస్తున్నారు. తడి, పొడిచెత్తను వేరు చేయకుండా కాలే ్చసు ్తన్నారు. కొన్ని గ్రామాలలో ఊరికి దగ్గరగాషెడ్లను ఏర్పాటు చేసిన చోట పొగతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దుర్వాసన వస్తుందంటున్నారు. ఈ విషయమై గ్రామస్తులు పలుమార్లు పంచాయితీ కార్యదర్శులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన ్న విమర్శలు వస్తున్నాయి. పర్యవేక్షణ ఏదీ.. ఎక్కడ .? కేంద్ర ప్రభుత ్వం స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ పథకాన్ని తీసుకు వచ్చింది. ఈ పథక ం కి ంద తడి, పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువును తయారు చేయాలి. ఆ ఎరువును హరితహారం మొక్కలకు వేయడంతోపాటు రైతులకు విక్రయించి పంచాయితీలు ఆదాయాన్ని సమకూర్చుకోవాలి. కానీ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇది నీరుగారుతోంది. చెత్త సేకరణ వరకే సక్రమంగా సాగుతుండగా దానిని వేరు చేసే వ ్యర్థాలను ఎరువు గా తయారు చేసే కార్యక్రమాన్ని చేపట్టడం లేదు. డంపింగ్ యార్డుల వద్ద చెత్త కాల్చివేతతో పొగ, దుర్వాసన వ స్తోంది.శిక్షణ ఇచ్చినప్పటికీ స్పష్టంగా కనిపిస్తున్న కార్యదర్శుల నిర్లక్ష్యం.. తడి, పొడి చెత్త సేకరణ, దానిని వేరుచేయడం, తడి చెత్తద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేయడంపై పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. సేంద్రియ ఎరువుల తయారీకి వానపాములను(ఎర్ర) కూడా ఇచ్చా ్రరు. అయితే కార్యదర్శులు వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారు. చెత్తను కాల్చేస్తే చర్యలు తప్పవని, తడి చెత్త నుంచి సే ంద్రియ ఎరువులు తయారు చేయాలని సంబంధిత పంచాయితీ అధికారులు తెలిపారు. అయినా అదే వైఖరి అన్ని గ్రామాలలో కనిపిస్తుంది.కాస్త చొరవతో లక్ష్యం చేరవచ్చు.. ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ పథకం ప్రవేశపెట్టింది కానీ పథకం పూర్తి స్థాయిలో విఫలం అవడానికి కారణం గ్రామాలలో పంచాయితీ సిబ్బంది కొరత ... సిబ్బంది తక్కువగా ఉండటం తో కార్యదర్శులపై పనిభారం ఎక్కువగా పడుతుంది. ముఖ్యంగా చాలాచోట్ల నీటి వసతి లేదు. ఈ సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు చొరవ చూపి చర్యలు చేపడితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యం విజయవంతం అవుతు ంది.

### జిల్లా పోలీస్ కార్యాలయ భవన నిర్మాణ పనుల పరిశీలించిన మంత్రి

ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లా కేంద్రంలో పోలీస్ కార్యాలయ భవన నిర్మాణ పనులను సోమవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పరిశీలించారు. అధికారులతో సమీక్ష చేశారు. పరేడ్ గ్రౌండ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షపు నీరు బయటకు వెళ్లేలా పనులు చేపట్టాలని సూచించారు. భవన సముదాయంలో పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణంలో చేపట్టాల్సిన మార్పులు, చేర్పులపై సూచనలిచ్చారు. 20 ఎకరాల విస్తీర్ణంలో రూ. 8.50 కోట్ల వ్యయంతో సరికొత్త హంగులతో నిర్మిస్తున్న జిల్లా పోలీస్ కార్యాలయ భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇంజనీరింగ్ కళాశాల నుండి కార్యాలయం వరకు 60 ఫీట్ల రోడ్డు నిర్మించాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయ భవనంతో పాటు జిల్లాలో నిర్మాణం కావాల్సిన నూతన పోలీస్ స్టేషన్ భవనాలపై రాష్ట్ర స్థాయి అధికారులతో త్వరలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. సమావేశానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్, పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ ఈఈ అబ్దుల్ కుతుష్ హుస్సేనీ, డీఈ సుందర్, ఏఈ బాలరాజు, డిఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వరరెడ్డి, రవి, సిఐలు శ్రీనివాస్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



# కేసిఆర్ ప్రభుత్వాన్ని బంగాళకాతంలో కలపడం ఖాయం : సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

బిఆర్ఎస్ పాలనకు సమస్త తెలంగాణ ప్రజానీకం కోసం చేస్తున్నదే పీపుల్ మార్చ్ పాదయాత్ర అని చెప్పారు. నా పాదయాత్రకు గమ్యం లేదని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విమర్శలు చేశారని, నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు తీసుకురావడమే నా గమ్యం, నా ఆశయం అన్నారు. చెమట బిందులను ఒట్లు మార్చి నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఇక్కడి ఎమ్మెల్యే ప్రలోభాలకు గురై పార్టీ మారడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు ఎందుకోసం నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్యాలెస్ లాంటి ఫామ్ హౌజ్ కట్టుకుని వాటి చుట్టు ఫుడీలు కట్టుకునేందుకేనా, వేల కోట్లు సంపాదించుకునేందుకా ఈ ఉత్సవాలు అని ప్రశ్నించారు. రాబోయే ఐదు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తుందన్నారు. ధరణి ద్వారా హక్కులు కోల్పోయిన వారికి చట్టబద్దంగా హక్కులు కల్పిస్తామన్నారు.

**దొరల పాలనకు చరమగీతం పాడాలి:**

దొరల పాలనకు రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పి చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రభుత్వాను గెలిపించాలని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నల్లగొండ మండలం చిన్నసూరారం నుంచి నకిరేకల్ మండలంలోకి ప్రవేశించి ఆర్లగడ్డగూడెం, తాటికల్ మీదుగా నకిరేకల్‌కు పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా తాటికల్ గ్రామంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కొలువులు రాక విద్యార్థులు వారి



తల్లిదండ్రులను బిఆర్ఎస్ ప్రభుత్వం నిరాశకు గురి చేసిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామని, రేషన్ కార్డు ఉన్న వారికి రూ.500లకు గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అనంతరం తాటికల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా భట్టి విక్రమార్క కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు దైద రవీందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో పచ్చదనానికి పునరుజ్జీవం పోసిన హరితహారం

*కోదాడ రూరల్, జూన్ 19 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనానికి హరితహారం పునరుజ్జీవం పోసిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలో హరిత దినోత్సవాన్ని పురస్క రించుకుని మెగా హరితహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తరువాత తెలంగాణలో పచ్చదనం పెంపుకై ప్రత్యేక దృష్టి పెట్టి తెలంగాణకు హరితహారం అనే పథకాన్ని కెసిఆర్ ప్రవేశపెట్టారన్నారు. హరితహారం అడవులకు పూర్వ వైభవం తీసుకువచ్చిందన్నారు. అడవులు తగ్గడం తప్ప పెరగడం తెలియని



భారతదేశంలో పచ్చదనాన్ని పెంచి చూపించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. మొక్కల పెంపకంలో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందని తెలిపారు. హరితహారం కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. తొమ్మిదేళ్లలో హరితహారం, గ్రీన్ ఛాలెంజ్ ద్వారా ప్రజల్లో పచ్చదనంపై చైతన్యం తీసుకువచ్చామన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో ఎంతో పచ్చదనం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీపతిరాజు, టిఆర్ఎస్ నాయకులు అనంతు సైదయ్య, వెంపటి మధుసూదన్, కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కోట మధుసూదన్, మామిడి రామారావు, మదార్, దేవమణి, వంటిపులి శ్రీనివాస్, మైసా రమేష్, ప్రభుత్వ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో హరితోత్సవం

*నడిగూడెం, జూన్ 19 ప్రభాతవార్త*

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం హరితోత్సవం, హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. నడిగూడెం, బృ ందావనపురం, వేణుగోపాలపురం, రామాపురం, చాకిరాల, రత్నవరం, తెల్లబెల్లి తదితర గ్రామాల్లోని గ్రామపంచాయితీ ఆవరణల్లో, విద్యా సంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. ఆయా గ్రామాలకు కేటాయించిన మొక్కలను నాటారు. మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. మొక్కలకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పెరిగేలా చూడాలన్నారు. పల్లె ప్రకృతి వనాలను ఆకర్షణీయంగా అలంకరించారు. గ్రామపంచాయితీ కార్యాలయాల ఆవరణలను ముగ్గులతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాణాల కవిత



నాగరాజు, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, దేవబత్తిని వెంకటనర్సయ్య, దొడ్డి మానస నరసింహరావు, అనసూర్యమ్మ, బెల్లంకొండ హనుమయ్య, పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, యాతాకుల వీరస్వామి, మొక్కా లక్ష్మీవీణ బిక్షపతి, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*కోదాడ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త*



భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలు, డయాలసిస్ రోగులకు, బస్టాండ్‌లో గల వృద్ధులకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శవంతమైన నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్న భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, నాయకులు జలంధర్, భగత్, బారి వెంకన్న, ప్రేమ్‌సాయి, యలమంచి శంకర్, మణి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*కోదాడ రూరల్, జూన్ 19 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, డాక్టర్ వహీద్, పట్టణ ఉపాధ్యక్షుడు బాగ్దాద్, ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, బాల్‌రెడ్డి, బాబా, కాంపాటి శ్రీనివాస్, పిడతల శ్రీను, రజనీకాంత్, చామర్తి బ్రహ్మం, అలీ, దావల్ తదితరులు పాల్గొన్నారు.

# మానవాళికి మేలు చేసే మొక్కలు నాటే భాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలి

*అనంతగిరి, జూన్ 19 ప్రభాతవార్త*



మానవాళికి మేలు చేసే మొక్కలు నాటే భాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని డాక్టర్ లక్ష్మీప్రసన్న తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రత్నమేరీ, కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధా, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, సువర్ణ పాల్గొన్నారు.

# ధరఖాస్తుల గడువు పెంచాలి

*నడిగూడెం, జూన్ 19 ప్రభాతవార్త*

బిసి కార్పోరేషన్ ద్వారా రుణాలు పొందేందుకు గాను గడువును పొడిగించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిసి కులాలకు చెందిన ఎంతో మంది మీ సేవ, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలకై తిరుగుతున్నారన్నారు. సర్వర్ మొరాయించడంతో జాప్యం జరుగుతుండడంతో గడువును పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 30 వరకు ధరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. 14 కులాలకు చెందిన వారు ధృవీకరణ పత్రాలకై రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తుందన్నారు. వారి ఇబ్బందులను గుర్తించి గడువు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొరట్ల శ్రీనివాస్, కృష్ణయ్య, వెంకన్న, ప్రసాద్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో లోపాలను సవరించి రైతాంగాన్ని ఆదుకోవాలి

*కోదాడ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సిపిఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం రైతుల రుణాలు ఒకేసారి మాఫీ చేసి కొత్తగా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు. ధరణిలో ఉన్న సమస్యలను సవరించి భూములను రీసర్వే చేసి కొత్త రికార్డులు రూపొందించి ఇబ్బందుల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా నరసయ్య, నిడికొండ శ్రీను, బత్తినేని శ్రీను, నాగుల్‌మీరా, ఏసుపాదం, మాతంగి ప్రసాద్, పుల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నవ వసంతాల హరితోత్సవం

*కోదాడ రూరల్, జూన్ 19 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని గాంధీ పార్కులో తెలంగాణ హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ భావితరాల గురించి ముందుగానే ఆలోచించి రాబోయే పర్యావరణ హాని గ్రహించి తెలంగాణ రాష్ట్ర పరిధిలో శక్తి మేరకు మొక్కలు నాటడం, వాటిని పర్యవేక్షించే కార్యక్రమాన్ని ఉద్యమస్ఫూర్తితో చేపట్టిందే తెలంగాణ హరితహార కార్యక్రమమన్నారు. ఈ క్రమంలోనే కోదాడ పట్టణంలో 8 నర్సరీలు, 35 పట్టణ ప్రకృతి వనాలు, 2 పార్కులు, 121 కిలోమీటర్ల ఎవెన్యూ, మీడియన్ ఎంఎల్‌పి ప్లాంటేషన్ చేపట్టి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, డీఈ పిచ్చయ్య, ఆర్వో విజయేందర్‌రెడ్డి, టివో చంద్రశేఖర్, ఈఈ భవాని, సీవో వెంకన్న, కెజ్జమ్మ, సిఆర్‌పిలు, ఆర్‌పిలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు వాడపల్లి వెంకటేశ్వర్లు ద్వితీయ వర్ధంతి

*కోదాడ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాడపల్లి వెంకటేశ్వర్లు ద్వితీయ వర్ధంతిని సోమవారం స్థానిక వర్తక సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి వాడపల్లి వెంకటేశ్వర్లు ఎంతగానో కృషి చేశారని, ఆయన పోరాట స్ఫూర్తి, ఆశయాలను నేటి యువతరం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి రామారావు, పార సీతయ్య, బాల్‌రెడ్డి, ఒరుగంటి పాండు, తోట శ్రీను, పాలూరి సత్యనారాయణ, గట్ల గౌతం, వాడపల్లి రామకృష్ణ, షేక్ నయీం, షఫీ, అల్తాఫ్ హుస్సేన్, పైడిమర్రి సత్యబాబు, గట్ల కోటేశ్వరరావు, గట్ల నర్సింహరావు, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, గునుగుంట్ల సాయి, వాసు, నారాయణ, మునగాల బ్రదర్స్, వెన్ను బ్రదర్స్, వాడపల్లి యువసేన సభ్యులు, అభ్యుదయ యూత్ సభ్యులు, ఐఎన్‌టియుసి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్సిడీ జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధం

**మునగాల, జూన్ 19 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని రైతాంగానికి ఈ ఏడాది వానాకాలం సీజన్‌కు గాను పచ్చిరొట్ట ఎరువు అయిన జీలుగు విత్తనాలు 79.8 క్వింటాలు మండలానికి కేటాయించినట్లు మండల వ్యవసాయాధికారి బి. అనిల్‌కుమార్ తెలిపారు. 30 కెజిల బ్యాగు రూ. 2407.50 ఉండగా ప్రభుత్వం సబ్సిడీ రూ. 1564.80 పోగా రైతు రూ. 842.80 చెల్లించాలన్నారు. జీలుగు విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్‌లతో వ్యవసాయ సహకార సంఘంలో సంప్రదించి జీలుగు విత్తనాలు పొందాలన్నారు.

## ప్రజా సమస్యలపై రాజీలేని పోరు

**నడిగూడెం, జూన్ 19 (ప్రభాతవార్త)**



మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామానికి చెందిన సిపిఐఎంఎల్ న్యూడెమో క్రసీ కోదాడ డివిజన్ పార్టీ కార్యదర్శి బాదె రాము నాలుగవ వర్ధంతిని సోమవారం గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజల పక్షాన నిలబడి దివంగత రాము రాజీలేని పోరాటాలు చేశారన్నారు. ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఆయన మృతి తీరని లోటన్నారు. పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకవర్గాల కుట్రలను తిప్పి కొట్టేందుకు ప్రజలు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, నవీన్, సుందరయ్య, నాగమణి, నాగరాజు, ఉదయ్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

**నడిగూడెం, జూన్ 19 (ప్రభాతవార్త)**



మండలంలోని కరివిరాల గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు యువకులు సోమవారం ఎంపీడీవో ఎర్రయ్యకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో మంచి నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, వీధి దీపాలు వెలగడం లేదని, గ్రామ వీధులన్నీ అంధకారంలో ఉండిపోయాయన్నారు. మురుగు కాలువలను శుభ్రం చేయడ ంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గ్రామపంచాయితీ పాలకవర్గం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి సమస్యలను పరిష్కరిస్తామని యువకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నరేందర్‌రెడ్డి, సతీష్, సంతోష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**నేరేడుచర్లటౌన్ జూన్ 19 (ప్రభాతవార్త)**



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నేరేడుచర్ల మున్సి పల్ చైర్మన్ చందమళ్ల జయబాబు పిలుపునిచ్చారు. ఆయన సోమవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వాహన హరితో త్సవంలో స్థానిక టిఎస్ ఆర్టీసి బస్టాండ్‌లో మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను రక్షించడానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు షేక్ షహనాజ్, షేక్ బాషా, తాళ్లూరు సాయి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మెప్మాసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జోడో యాత్రతో దేశాన్ని ఐక్యం చేసిన రాహుల్ గాంధీ

**ప్రభాతవార్త, సూర్యాపేట**

భారత్ జోడో యాత్రతో దేశాన్ని ఐక్యం చేసిన ధీశాలి రాహుల్ గాంధీ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువ నేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకన్న యాదవ్ మాట్లాడుతూ 2004, 2009 సంవత్సరాల్లో రెండు పర్యాయాలు ప్రధాన మంత్రి పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందన్నారు. దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్రను చేపట్టిన ఏకైక వ్యక్తి రాహుల్‌గాంధీ అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి అండగా నిలుస్తున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ



లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్‌అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కక్కిరేణి శ్రీనివాస్, పిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, నాయకులు వెంకటరెడ్డి, యల్లయ్య, రాము, శేఖర్, కరుణాకర్‌రెడ్డి, మాణిక్యం, యలగందుల సాయినేత, వల్దాసు శ్రీను, రావుల రాంబాబు, నరేందర్‌నాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**మునగాల, జూన్ 19 (ప్రభాతవార్త)**

వికలాంగ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వికలాంగుల న్యాయమైన సమస్యల సాధన పరిష్కారానికై తహసీలా ్దర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా విహెచ్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగుల పెన్షన్‌ను రూ. 4016 నుండి రూ. 6 వేలకు పెంచాలని, వికలాంగు బంధు అమలు చేయాలని, వికలాంగుల సంక్షేమ శాఖను తక్షణమే ఏర్పాటు చేయాలని, 2016 దివ్యాంగుల చట్టాన్ని అమలు చేయా లన్నారు. సోమపంగు శ్రావణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్ది భిక్షపతిగౌడ్, సోమపంగు శ్రీకాంత్, లొడంగి నర్సయ్య



యాదవ్, సోమపంగు సాయమ్మ, విహెచ్‌పిఎస్ నాయకులు రేబల్లె హుస్సేన్, సుంకర వెంకటయ్య, దొంగరి వెంకటేశ్వర్లు వర్మ, ఆకుల సైదులు, భూక్యా కళమ్మ, మోత్కూరి సావిత్రమ్మ, వెంకటేశ్వర్లు, జేజమ్మ పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా హరితోత్సవం

**మునగాల, జూన్ 19 (ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవార ం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో హరిత దినోత ్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, తహసీల్దార్ జవహర్‌లాల్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మొక్కల పెంపకం ఆవశ్యకతను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఆకుపచ్చ తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా అడుగులు వేస్తుందని, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, ఆకుపచ్చ తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరు భాగసా ్వములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పివో శ్రీరాములు, ఇంచార్జి ఎంపిడివో భూపాల్‌రెడ్డి, ఎస్ఐ లోకేష్, ఏపీవో శైలజ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, కార్యదర్శి శ్వేత, టిఎ శేఖర్, ఎఫ్ఎ రాధాకృష్ణవేణి, ఉపాధి హామీ కూలీలు, మేట్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమ నిధి పథకంలో సభ్యులుగా చేరాలి

**నడిగూడెం, జూన్ 19 (ప్రభాతవార్త)**



యుటిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కుటుంబ సంక్షేమ నిధి పథకంలో ఉపాధ్యాయులు సభ్యులుగా చేరాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి అన్నారు. మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో సోమవారం ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పథక ఉద్దే శ్యాన్ని, ఫలితాలను వివరించారు. యుటిఎఫ్‌లో సభ్యులై ఉండా లన్నారు. మొదటి సంవత్సరం ప్రతి సభ్యుడు రూ. 1000 ఫిక్సిడ్ డిపాజిట్ చేయాలన్నారు. ఆ తరువాత సంవత్సరానికొకసారి రూ. 30 చెల్లించి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. కుటుంబాలకు ఈ పథకం భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మోతీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి తొడేటి బాబు, నాయకులు క్రాంతికుమార్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు తక్షణమే చేపట్టాలని, పెండింగ్‌లో పిఆర్‌సి ఏరియర్స్, డిఎ ఏరి యర్స్, మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## హరితహారం తెలంగాణకు మణిహారం

**కోదాడ రూరల్, జూన్ 19 (ప్రభాతవార్త)**

హరితహారం పథకం తెలంగాణకు మణిహారమని ఎంపిపి చింత కవిత రాధారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవార ం మండల పరిధిలోని కూచిపూడి, గుడిబండ గ్రామాల్లో నిర్వహించిన హరిత దినోత ్సవ కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కల పెంపకం ఆవశ్యకతను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమం గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆకుపచ్చ తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా అడుగులు వేస్తుందని, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, ఆకుపచ్చ తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరు భాగసా ్వములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శెట్టి సురేష్‌నాయుడు, ఎంపీడీవో విజయశ్రీ, వార్డు సభ్యులు గీత, గ్రామశాఖ అధ్యక్షుడు సలీం, నాగయ్య, కార్యదర్శులు జీవిత, ఫాతిమా, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నాటిన మొక్కలను శ్రద్ధగా పెంచాలి-ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్

మేళ్ళచెరువు జూన్ 19 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్య క్రమాలలో భాగంగా సోమవారం మండలం లోని అన్ని గ్రామాలలో హరితోత్సవం, మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాలలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో నాటిన మొక్కలను శ్రద్ధగా పెంచాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అన్నిశాఖల సిబ్బంది, మహిళ సంఘాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తెలంగాణరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ 9 సంవత్సరాలలో మండలంలోని అన్ని గ్రామా లలో సుమారు 20 లక్షల మొక్కలు నాటామని, సిమెంట్ పరిశ్రమలలో సుమారు 5లక్షల మొక్కలు నాటారని వర్షాలు రాగానే అన్ని గ్రామాలలో 2 లక్షల మొక్కలు నాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో స్థానిక



సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఉపాధి హామీ అధికారులు శైలజ, సందీప్‌రెడ్డి, రాంబాబు,సర్పంచ్‌లు బేత కల్పన వీరనాగిరెడ్డి, భూక్య పద్మసైదానాయక్, సోమన బోయిన సునిత బాలరాజు, కందుకూరు గురవయ్య, సంద్ర పంగు అబ్రహాం, గొట్టెముక్కుల సుమలత వీరబాబు, తుమ్మల అన్నపూర్ణ నారాయణ, మైలా మల్లి కార్జున్‌రావు, భూక్య భిక్షం నాయక్, దారావత్ లక్ష్మీమంగ్యా నాయక్, భూక్య రవినాయక్, బాదావత్ పోరి వెంకటనాయక్, బాణోత్ లక్ష్మి గోర్యానాయక్, కార్యదర్శులు ఆకాశపు పవన్‌కుమార్, లావుడ్య రవీంద్ర నాయక్, పందిళ్లపల్లి గురవారెడ్డి, నేర్నకంటి పద్మ, షేక్ రషీద్, షేక్ నాగుల్‌మీరా, కాంపాటి వెంకటేశ్వర్లు, కసెట్టి నాగేంద్ర బాబు, కొత్త ఉపేందర్, బండి రామకృష్ణ, చక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది, స్థానిక ప్రజలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నేరేడుచర్లటౌన్ జూన్ 19 (ప్రభాతవార్త)



కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్తికేయ ఆస్పత్రిలోనసహృదయ వృద్ధాశ్రమంలో రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్‌గాంధీ అని, కాంగ్రెస్ పార్టీ లాక్‌డౌన్ సమయంలో అనేక మంది వలస కార్మికులు, పేదలను, అనాధలను ఆదుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ల రామకృష్ణారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ చిన్న రామకృష్ణారెడ్డి, ముస్తాఫా, ఇంజమూరి శ్రీకాంత్, ఎస్.కె.జానీ, లింగయ్య, గురవయ్య, జి.సతీష్, అండేకార్ రోషన్, బుడిగ శంకర్, ఈ.పున్నయ్య, శ్రీను, నయిమ్, రామ్‌కుమార్, కృష్ణ, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంతో తెలంగాణకు పచ్చదనం - జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య

నేరేడుచర్లరూరల్ జూన్ 19 (ప్రభాతవార్త)

రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన హరితహారంతో తెలంగాణకు పచ్చదనం చేకూరిందని నేరేడుచర్ల జడ్‌పిటిసి రాపోలునర్సయ్య అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేరేడుచర్ల మండలం దిర్శించర్లలో మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ దార్శనికతతో హరిత తెలంగాణ అయిందని, ఉద్యమస్ఫూర్తితో హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి గ్రామంలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలన్నారు. రాష్ట్రంలో మొత్తం 230కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంతో సిఎం కెసిఆర్ ఉన్నారని,2021 మే వరకు పూర్తయిన లక్ష్యం 217 కోట్లని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 33శాతం పెంచాలనేది సిఎంకెసిఆర్ లక్ష్యమని 2015-16 సంవత్సరంలో అటవీ విస్తీర్ణం 19.854 చదరపు మీటర్లు ఉండగా, 2023 నాటికి26.969 చదరపు కిలోమీటర్లకు పెంపుదల అయిందని, 2014లో చెట్ల సాంద్రత చదరపు కిలోమీటర్‌కు 2.25 49గా ఉండగా, ప్రస్తుతం చదరపు కి.మీ.కు



2.848కి చెట్ల సాంద్రత పెరిగిందన్నారు. తెలంగాణలో సమృద్ధిగా వానలు కురిసేందుకు అడవులను రక్షించి, చెట్లను పెంచి పచ్చదనాన్ని కాపాడటమే లక్ష్యంగా వానలు వాపస్ రావాలి అనే నినాదంతో తెలంగాణకు హరితహారం కార్యక్రమం చేపట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌మాగంటి మాధవి, కార్యదర్శి మద్దిరాల రామ, అంగన్‌వాడీ టీచర్స్, విలేజ్ బుక్ కీపర్స్, ఉపాధి హామీ, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ మనందరి భాధ్యత

సూర్యాపేట టౌన్, జూన్ 19 (ప్రభాతవార్త)



భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందించాల్సిన భాధ్యత మనపై ఉందని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్రకుమార్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి వరం తెలంగాణ హరితహారమని, మొక్కలు నాటడం వలన స్వచ్ఛమైన గాలితో పాటు వాతావరణ కాలుష్యం నివారించడంలో ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరు భాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ భాధ్యతలు చేపట్టాలన్నారు. కార్యాలయ ఆవరణలో దాదాపు 300 మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీదేవి, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జడ్పీటీసీలు పుల్లారావు, సీఈవో సురేష్‌కుమార్, దూపాటి రవి, ఎంపీడీవో, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 21న ఆధ్యాత్మిక దివస్‌ను జయప్రదం చేయండి

నేరేడుచర్లటౌన్ జూన్ 19 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా ఈనెల 21న రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో నిర్వహించనున్న ఆధ్యాత్మిక దివస్‌ను జయప్రదం చేయాలని ధూప దీప నైవేద్య అర్చకసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నంబొట్ల ఫణికుమారశర్మ సోమవారం తెలిపారు. ఆలయాలను మామిడి తోరణాలు, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించడంతోపాటు అభిషేకాలు, హోమాలు, అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక చింతన ఉన్న వ్యక్తిగా సిఎం కెసిఆర్ యాదాద్రి దేవాలయాన్ని తెలంగాణ తిరుపతిగా తీర్చిదిద్దారని, అనేక ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ధూపదీప నైవేద్య అర్చకుల గౌరవవేతనం రూ.6వేలనుండి రూ.10వేలకు పెంచడంతోపాటు గ్రామీణ ప్రాంతాలలో ధూప దీప నైవేద్య పథకాన్ని విస్తరింపజేయడానికి మరో 2,047 ఆలయాలకు వర్తింపు చేసినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాను పచ్చని తివాచీగా మార్చేందుకు కృషి

ప్రభాతవార్త, సూర్యాపేట

జిల్లాను పచ్చని తివాచీగా మార్చేందుకు మొక్కలు విరివిగా నాటాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవ కార్యక్రమంలో జిల్లాలో గల 475 గ్రామపంచాయితీ పరిధిలో 556 ప్రాంతాలను గుర్తించి, 215976 మొక్కలను నాటామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ శాతం తక్కువ ఉన్నందున ప్రభుత్వ భూములు, రహదారులు, పాఠశాలలు, కళాశాలల్లో, కాలువలకు ఇరువైపులా, గృహాల్లో, పారిశ్రామిక వాడల్లో విరివిగా మొక్కలు నాటాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందించేందుకు మన వంతు కృషి చేయాలన్నారు. ఇప్పటికే హరితహారం ద్వారా జిల్లాలోని 52 లక్షలు మొక్కలు నాటే లక్ష్యం ఉందని అన్ని నర్సరీలలో నాటేందుకు మొక్కలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. వాతావరణం సమతుల్యంగా ఉండాలనే మొక్కలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో అన్ని మున్సి పాలిటీలు, జిపిలలో ప్రత్యేక అధికారుల సమక్షంలో హరితోత్సవ కార్యక్రమం ఘనంగా చేపట్టామన్నారు.

# ఇండ్ల స్థలాలకు పట్టాలు అందజేయాలని వినతి

మర్రిగూడ, జూన్ 19 (ప్రభాతవార్త)



గత ప్రభుత్వం పేదల కోసం కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి అదే విధంగా ఖాళీగా ఉన్న స్థలాలను పేదలకు పంచి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని, ప్రస్తుత ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రభుత్వాన్ని కోరారు. తక్షణమే అధికార యంత్రాంగం అన్ని గ్రామాల్లో సర్వే చేసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సంఘాలతో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, బొల్లోజు ఆదాచారి, నీలకంఠం యాదయ్య, మేకల రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

సూర్యాపేట టౌన్, జూన్ 19 (ప్రభాతవార్త)

ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ రీజనల్ ఇంచార్జి జి. రమేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో గల నారాయణ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం ప్రకటించిన ఐఐటి ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు రావిరాల జోన్‌లో విద్యనభ్యసించిన సూర్యాపేటకు చెందిన విద్యార్థి బాలాజిరెడ్డికి ఆలిండియా స్థాయిలో 9వ ర్యాంకుతో పాటు మరో 11 మంది జాతీయ ర్యాంకులను, వివిధ కేటగిరీలో సాధించారని తెలిపారు. ఓపెన్ కేటగిరీలో ఎం.విరిల్‌కృష్ణ, 687, పిడబ్ల్యుడి కేటగిరీలో ఎం. సాయినాథ్ 101వ ర్యాంకు, ఈడబ్ల్యుఎస్ కేటగిరీలో ఎన్. రికిత్‌రెడ్డి 155వ ర్యాంకు ఓబిసి కేటగిరీలో మనస్విని 238వ ర్యాంకు ఈడబ్ల్యుఎస్ కేటగిరీలో లక్ష్మీప్రసన్న 256వ ర్యాంకు, ఓబిసి కేటగిరీలో చెన్నకేశవగౌడ్ 396వ ర్యాంకు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి, ఏవో ఎం. కృష్ణంరాజు, సిబ్బంది కేశవులు, సిహెచ్. శంకర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

*దేవరకొండ,19జూన్,ప్రభాతవార్త:*



గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం కృసి చేస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని మర్రిచెట్టు తండాలో గిరివికాసం కింద మంజూరైన బోర్ డ్రిల్లింగ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల జీవితాలలో ముఖ్యమంత్రి కెసిఆర్ వెలుగులు నింపారని అన్నారు. గిరివికాస పథకంతో గిరిజన రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీనునాయక్, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజి ఎంపిపి ముత్యాల సర్వయ్య,ఇస్లావత్ లక్ష్మణ్ మాచర్ల అంజయ్య, ఎంపిటిసి కొర్ర గౌతమిరాంసింగ్, వాడిత్య బాలు, బొడ్డుపల్లి కృష్ణ, ఎంపిడివో శర్మ, ఏపివో రామచంద్రం,బావోజి తదితరులు పాల్గొన్నారు.

# వంట కార్మికులకు పెంచిన వేతనాలు ఇవ్వాలి: పల్లా దేవేందర్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త కార్యక్రమములో భాగముగా నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మరియు డిఈఓ కార్యాలయము ముందు పాఠశాల వంట కార్మికులతో ధర్నా నిర్వహించడం జరిగినది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి విషయంలో అనేకమైన చర్యలు తీసుకుంటూ ఉండడం, అలాగే విద్యార్థులకు రాగిజావా కూడా అందించాలని నిర్ణయించడం చాలా ఆనందించే విషయమే కానీ అది తయారు చేసే వంట కార్మికుల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడం చాలా అన్యాయం అన్నారు.ఫిబ్రవరి 2023లో వంట కార్మికులకు వేతనాలు పెంచుతూ జీవో నెంబర్ 8 విడుదల




చేయడం జరిగినది. కానీ నేటికి అట్టి వేతనాలు అదించలేదు అన్నారు. అందుకే వేతనాలను బకాయిలతో సహా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కూరగాయలు తదితర సరుకులు ప్రభ్వుం కాంట్రాక్టర్ ద్వారా నేరుగా పాఠశాలలకు సరఫరా చేస్తామని అన్నారు. ఆసరుకులు నేటికి పాఠశాలలకు అందలేదు. ధరలకు అనుగుణంగా వంట కార్మికులకు వేతనాలు కూడా పెంచవలసిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆ వైపున ఆలోచన చేసి వేతనాలు పెంపు విషయంలో మిగతా సమస్యల పరిష్కార విషయంలో చొరవ చూపాలని అలా జరగని పక్షంలో జులై 1 నుండి సమ్మె చేయవలసి వస్తుందన్నారు. 54వేల మంది వంట కార్మికులు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వరి, ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి విశ్వనాధులు లెనిన్, వెంకటమ్మ, మరియమ్మ, బిక్షపమ్మ, సత్యవతి, గోవిందమ్మ, లక్ష్మయ్య, ఈశ్వరమ్మ, పున్నమ్మ, పద్మ, గౌసియా, సత్యమ్మ తదతరులు పాల్గొన్నారు.

# వన మహోధ్యమం హరితోత్సవం

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,19జూన్,ప్రభాతవార్త:*



వన మహోధ్యమం హరితోత్సవం అని దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని మైనంపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా నిర్వహించే తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం నేడు పచ్చని పంటలతో ,మైదాన ప్రాంతం నిండుగా దట్టమైన చెట్లతో చూడ ముచ్చటగా ఉందన్నారు. హరితాహారం కార్యక్రమంతో ఆకుపచ్చని తెలంగాణ ఆవిష్కృతం అయిందని అన్నారు. తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకునేందుకు సిఎం కెసిఆర్ అనేక పథకాలకు అంకురార్పణ చేయడం జరిగిందని అన్నారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలని సిఎం కెసిఆర్ గొప్ప సంకల్పం నుండి పుట్టినదే తెలంగాణకుహరితాహారం పథకం అన్నారు.పచ్చదనం పెంపులో తెలంగాణ దేశంలోనే అగ్రగామి తెలంగాణ అన్నారు.ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, స్థానిక సర్పంచ్ వాడిత్య డిప్ల, మాజి ఎంపిపి ముత్యాల సర్వయ్య, ఎంపిటిసి కొర్ర గౌతిమి రాంసింగ్, వాడిత్య బాలు, బొడ్డుపల్లి కృష్ణ, ఎంపిడివో శర్మ, ఏపివో రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్టె ఎరువులను వినియోగించుకోవాలి

*త్రిపురారం,19జూన్,ప్రభాతవార్త:*

రైతులు భూసారాన్ని పెంచే,తెగుళ్ల నివారించే సేంద్రియ ఎరువులు విరివిగా వాడాలని మండల వ్యవసాయ అధికారిణి మూడ్ పార్వతి చౌహాన్ అన్నారు. సోమవారం ఆమె స్తానికంగా మాట్లాడుతూ ప్రస్తుత వానాకాల సీజన్‌లో రైతులకు రాయితీపై అందించేందుకు జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జీలుగ పంట ద్వారా వచ్చే పచ్చిరొట్టె ఎరువుల వల్ల కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించి భూసారాన్ని పరిరక్షించడంతోపాటు యూరియా వినియోగం తగ్గుతుందన్నారు. అదేవిదంగా ఆయకట్టు, ఆయకట్టేతర ప్రాంతాలలో బోర్లు ,బావులు,చిన్న నీటి వనరుల ద్వారా సాగు చేసుకునే రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనాలు, ఎరువుల విక్రయాలలో దుకాణ, పంపిణి దారులు ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటించి నాణ్యమైన ల్తీ లేని వాటినే విక్రయించేలా వారికి అవగాహన కలిగించినట్లు తెలిపారు.ప్రస్తుతం నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన అర్హులైన రైతులనుండి రైతు బంధు ధరఖాస్తులను ఆయా వ్యవసాయ క్లస్టర్ల ఏఈవోలకు అందజేశాలన్నారు. రైతులకు వారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ఆమె వెంట ఏఈవోలు నాగరాజు, ఎల్.స్వాతి, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ హరితోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్

*నాగార్జున సాగర్,జూన్19,ప్రభాతవార్త:*

తెలంగాణ హరితోత్సవంలో భాగంగా ప్రాంగణంలో సమ్మక్క సారక్క వ్యూ పాయింట్, ఫారెస్టు వ్యూ పాయింట్ మరియు సాగర్ నంది కొండ మున్సిపాలిటీ నెహ్రూ పార్క్‌లో ఎమ్మెల్యే నోముల భగత్, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మొక్కలు నాటారు. అనంతరం సాగర్ నందికొండ మున్సి పాలిటీ , రెడ్డిఫంక్షన్ హాల్‌లో తెలంగాణ హరితోత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దవాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం మొక్కలు నాటడం అదృష్టంగా భావిస్తున్నాననీ మన వారసులకు, రానున్న తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాసయోగ్యమైన ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పం హరితహారానికి ఉందని ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుచూపు రానున్న తరాలు ఆజిలనలనందంగా జీవించాలనే హరిత హారంను ప్రారంభించారని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, నిడమనూరు మార్కెట్‌కమిటిచైర్మన్ మర్లచంద్రారెడ్డి, హాలియా చైర్మన్ జువాజీ వెంకటేశ్వర్లు, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, పెద్దవూర మండలపార్టీ అధ్యక్షులు రవి నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ, స్పెషల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాగార్జునసాగర్ ప్రధాన కార్యదర్శి భూష రాజుల కృష్ణయ్య, పెద్దవూర యూత్ అధ్యక్షులు మెండే సైదులు, మార్కెట్ కమిటి డైరక్టర్లు రాజేష్ నాయక్, సురభిరాంబాబు, ఆర్గనైజర్ సెక్రటరీ శ్రీకర్, ఎంపిటిసి సలహాదారులు పాండు నాయక్, ఎంఈఓ బాబు నాయక్,ఎంఆర్ఓలు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అటవీ శాతాన్ని పెంచాలన్నదే సిఎం కెసిఆర్ లక్ష్యం

## ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చందంపేట,19జూన్,ప్రభాతవార్త:*

అటవీ శాతాన్ని పెంచాలన్న సదుద్దేశంతో సిఎం కెసిఆర్ తెలంగాణకు హరితాహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం చందంపేట మండలం చిత్రయాల పాలపడే ప్రాంతంలో తెలంగాణ దశాబ్ది వేడుకలలో భాగంగా నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పడిన నాటినుంచి నేటి వరకు కోట్ల మొక్కలను నాటి సంరక్షించడంతో పచ్చదనం విలసిల్లుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడం వాటి పరిరక్షన మన జీవన విధానంలో భాగం కావాలన్నారు. ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా 273.33 నాటినట్లు తెలిపారు.రాష్ట్రం అంతటా కొన్ని వేల కిలోమిటర్ల మేర రహదారి వనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదేవిదంగా అటవీ పునరుద్ధరణ, లక్షల ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు.హరితవనంలో వంద



శాతం పచ్చదనం సాధించేందుకు కృషి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డివో గోపిరాం, డిఆర్‌వో సలేశ్వర్, రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజి ఎంపిపి ముత్యాల సర్వయ్య,వైస్ ఎంపిపి ఆరెకంటి మత్యా లమ్మ రాములు, రమావత్ మోహన్ కృష్ణ,కేతావత్ శంకర్, బొద్ది కూరా మహలక్ష్మయ్య, వాడిత్య బాలు,వంకునవత్ బిక్కు నాయక్, తహ సీల్దార్‌లు, ఎంపిడివోలుఏ, ఫారెస్టు అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలోని ప్రజలంతా రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయి పేద ప్రజల కష్టాలను తీర్చి దేశాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగిళ్ళ రాజు, జి. గౌతమ్, విజయ రామారావు, హనుమంతు, సాగర్‌రెడ్డి, రవికుమార్, నరసింహ, శివ, తదితరులు పాల్గొన్నారు.

### ఓబిసిసెల్ మండల అధ్యక్షుల నియామకం

మునుగోడు నియోజకవర్గ ఓబిసి మండల అధ్యక్షులు నియామకం సోమవారం ఓబిసి సెల్ చైర్మన్ జిల్లపల్లి పరమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మర్రిగూడ మండలానికి భీమనపల్లికృష్ణ యాదవ్, మునుగోడుకు చొల్లేటి నరసింహచారి, చండూరు టౌన్ అధ్యక్షునిగా గండూరు నరసింహ ముదిరాజ్ చండూరు రూరల్ బురుకల దశరథగౌడ్‌లను నియమించారు. నియామక పత్రాలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి పుణ్య కైలాస్ నేత చేతుల మీదుగా అందజేశారు.



## హత్యాయత్నం కేసులో నిందితుల రిమాండ్

*మర్రిగూడ, జూన్ 19 ప్రభాతవార్త*



ఈ నెల 13వ తేదీన హత్యాయత్నానికి పాల్పడిన మాదగోని శ్రీను, లఫంగి శ్రవణ్‌కుమార్‌లను దేవరకొండ కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు నాంపల్లి సిఐ విఠల్‌రెడ్డి తెలిపారు. సోమవారం మ ర్రిగూడ మండల కేంద్రంలోని సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని చర్లగూడెం గ్రామానికి చెందిన బండ శ్రీను అనే వ్యక్తిని వివాహేతర సంబంధం అనుమానంలో తల్వార్లతో మండల కేంద్రంలోని వైన్‌షాప్ వద్ద హత్యాయత్నానికి ప్రయత్నించి పారిపోయారు. పోలీసుల గాలింపు చర్యల్లో భాగంగా మర్రిగూడ ఎస్‌ఐ రంగారెడ్డి సమక్షంలో సరంపేట చౌరస్తా వద్ద నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. తక్షణం నిందితులను మీడియా సమావేశం ముందు ప్రవేశపెట్టి విచారణ అనంతరం కోర్టుకు రిమాండ్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ రంగారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## మజ్జిగపు రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*నిడమనూరు, జూన్ 19 ప్రభాతవార్త*



మండల పరిధిలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన మజ్జిగపు రాంరెడ్డి దశదినకర్మ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు పాల్గొని రాంరెడ్డి కుమారులు కృపాకర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముంగి జ్యోతి శివమారయ్య, ఎదుల్ల నర్సింహారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కట్టెబోయిన గురవయ్య, ఎదుల్ల సత్యనారాయణరెడ్డి, మండలి రవికుమార్, ఎదుల్ల రమణారెడ్డి, సూరరెడ్డి, ఎదుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మజ్జిగపు దయాకర్‌రెడ్డి, వాసా సత్యనారాయణ, అశోక్, రాంరెడ్డి, ఎదుల్ల సోమిరెడ్డి, మజ్జిగపు వెంకటప్పరెడ్డి, మజ్జిగపు సత్యనారాయణరెడ్డి, మండలి నాగేందర్, సోమారపు సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా హరితోత్సవ వేడుకలు

*కనగల్, జూన్ 19 ప్రభాతవార్త*



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం హరితోత్సవం, హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయితీ ఆవరణల్లో, విద్యా సంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. ఆయా గ్రామాలకు కేటాయించిన మొక్కలను నాటారు. మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. మొక్కలకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పెరిగేలా చూడాలన్నారు. పల్లె ప్రకృతి వనాలను ఆకర్షణీయంగా అలంకరించారు. గ్రామపంచాయితీ కార్యాలయాల ఆవరణలను ముగ్గులతో అలంకరించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ సులోచన శేఖర్‌రావు, పంచాయితీ కార్యదర్శి మజహర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ స్థాయి అధికారులు, మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను గద్దె దింపి తెలంగాణను కాపాడుకుందాం

*సూర్యాపేట టౌన్, జూన్ 19 ప్రభాతవార్త*



అభివృద్ధి ముసుగులో తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపి తెలంగాణను కాపాడుకోవాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమాశంకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ జాతిపిత జయశంకర్ వర్ధంతి సందర్భంగా జూన్ 21, 22 తేదీలలో ఆయన స్వగ్రామం అక్కంపేట నుండి మేడారం వరకు తెలంగాణ జన సమితి నిర్వహించనున్న తెలంగాణ బచావో యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ తెలంగాణ జన సమితి కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. టిజెఎస్ జిల్లా అధ్యక్షుడు మాంద్ర మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చకుండా తెలంగాణ వనరులను విధ్వంసం చేస్తూ దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నారబోయిన కిరణ్‌కుమార్, కంబాలపల్లి శ్రీనివాస్, దొన్వాన్ కృష్ణ, నాగ, నక్కా సాయి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

*సూర్యాపేట టౌన్, జూన్ 19 ప్రభాతవార్త*




రేషన్ షాపుల ద్వారా 12 కెజిల సన్న బియ్యంతో పాటు 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం, పిడిఎస్‌యు, పివైఎల్‌ల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిటి ప్రియాంకకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్‌కుమార్‌లు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటున్నాయన్నారు. రూ. 450 ఉన్న గ్యాస్ ధర రూ. 1250కు చేరిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దుయ్యబట్టారు. ప్రతి పౌరుడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 10 కెజిల సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, జయమ్మ, వీరబాబు, శ్రీకాంత్, సింహాద్రి, నితిన్, మౌనిక, సునీత, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను సంరక్షించాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట*



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయం మైదానంలో సోమవారం ఎస్పీ రాజేంద్రప్రసాద్, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత అని, నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. మొక్కలు వృక్షాలుగా పెరిగి కాలుష్యాన్ని, వాతావరణ వేడిని, భూతాపాన్ని అదుపు చేస్తాయని, అడవుల శాతం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు నాగభూషణం, రవి, ఏవో సురేష్‌బాబు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, శివశంకర్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ నరసింహ, సిఐలు సోమ్‌నారాయణసింగ్, రాజశేఖర్, ఆర్‌ఐలు శ్రీనివాసరావు, శ్రీనివాస్, గోవిందరావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బిసి కార్పోరేషన్ లోన్ల దరఖాస్తులకు గడువు పెంచాలి

*మఠంపల్లి జూన్ 19 ప్రభాతవార్త*

ప్రభుత్వం బిసిలకు అందించే బిసి కార్పోరేషన్ లోన్ల దరఖాస్తులు చేసుకునేందుకు గడువు పెంచాలని సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ అన్నారు. సోమవారం మండలకేం ద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం బిసి కులాలవారు లోన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన చేయడంతో వంద లాదిగా ప్రజలు మీసేవా కేంద్రాల చుట్టూ ఆదాయ, కులధృవీకరణ పత్రాల కోసం రోజుల తరబడి ఉన్నా నెట్‌వర్క్‌సరిగా లేక ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతుందని దీంతో ధృవీకరణ పత్రాలకోసం 10 రోజుల సమయం పడుతుందని, దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆయన పలువురు సిపిఎం నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

## హరితహారానికి పదేళ్లు

*మఠంపల్లి జూన్ 19 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటి పచ్చని పల్లెలకు శ్రీకారం చుట్టిందని మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, ఎంపిపి పార్వతి, జడ్‌పిటిసి జగన్‌నాయక్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలకేం ద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్ల పెంపకం వలన కాలుష్యాన్ని తగ్గించవచ్చని, వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉంటుందని, చెట్ల ద్వారా అనేక లాభాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, ఎంపిడివో జానకిరాములు, పాఠశాల ప్రిన్సిపల్ మంజుల తదిత రులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితమే హరితాహారం లక్ష్యం

### ...మర్ల చంద్రారెడ్డి

*త్రిపురారం,19జూన్,ప్రభాతవార్త:*



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ఎంపిడివో ఆర్ అలివేలు మంగమ్మ , స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డిలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవులను పరిరక్షించుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ హరితాహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించి, నాటిన మొక్కలను వ్యక్తిగంతంగా దత్తత తీసుకుని సంరక్షించడంతో పాటు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని అన్నారు. అదేవిదంగా పెద్ద దేవులపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బి.నరేందర్, స్తానిక సర్పంచ్ ఠాగూర్ బాలరాణిబాయి, ఎంపిటిసిఅంబటి రాముతో కలిసి హరితాహారం ర్యాలి నిర్వహించి మొక్కలు నాటారు. అదేవిదంగా అటవీ ఉపాధి హామి శాఖల ఆధ్వర్యంలో మండలంలోని అన్నిగ్రామపంచాయితీలకు మొక్కలు పంపిని చేశారు. ఆయా పంచాయితీల పరిధిలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, కాలువ, చెరువుగట్లు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు , స్వయం సహాయక సంఘం మహిళలు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా ఘనంగా తెలంగాణ హరితోత్సవం





ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం నేడు పచ్చదనం పర్చుకొందని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 7వ వార్డులో పట్టణ ప్రకృతి వనంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తాతో కలిసి మొక్కలు నాటారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పురపాలక సంఘం, అటవీశాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన తెలంగాణ హరితోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండలో ఎండ వేడి, కొండలు మాత్రమే ఉంటాయి. చెట్లు లేవు అని గతంలో అన్నారు. 2014 తర్వాత కెసిఆర్ ఆదేశాలతో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా హరితహారం నిర్వహించి పచ్చదనం పెంచామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ వారు చెట్లు పెట్టడమే కాదు అది బ్రతికి ఎదిగే వరకు సంరక్షించే బాధ్యత వారిదేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కెసిఆర్ ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించడం వలన ఎక్కడ చూసిన పచ్చదనం వెల్లి విరిసిందన్నారు. 10శాతం గ్రీన్‌బడ్జెట్ పెట్టి చట్టం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. 1200కోట్లతో నల్లగొండ వివిధ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నట్లు ఆయన వివరించారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా మాట్లాడుతూ ఇప్పటికే 7.2లక్షల మొక్కలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. పట్టణంలో మొత్తం 34పట్టన ప్రగతి వనాలు, రెండు బృహత్ పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మున్సిపల్‌చైర్మన్ మందడి సైదిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో మొత్తం మూడు లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఎస్‌పిటి వద్ద 50వేల మొక్కలునాటి వాటిని సంరక్షిస్తున్నట్లు తెలిపారు. నల్లగొండ పట్టణం అభివృద్ధిలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పురపాలక సంఘం, అటవీశాఖ తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ డా.కెవి రమణాచారి, అటవీశాఖ అధికారి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు భవాని గణేష్, అభిమన్యు శ్రీనివాస్, పూజిత శ్రీనివాస్, మున్సిపాలిటీ, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గంగదేవమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



నాగారం 19 ప్రభాతవార్త

నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో పూజగోళ్ల యాదవుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించినటువంటి గంగదేవమ్మ గుడిలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అర్ధరాత్రి నుండే వారి సాంప్రదాయం ప్రకారం గంపలు, బోనాలతో నైవేద్యం బేరీలు, గజ్జెల మోతల నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆడపడుచులు, యువతీ యువకుల సందడితో ఆలయ పరిసరాలు కోలహాలంగా మారాయి. ఈ మహోత్సవానికి విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్, షిప్స్, బోట్స్ కార్పోరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగాదేవి ఆశీస్సులతో గ్రామంలో పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో సుబిక్షంగా ఉండాలని కోరుకున్నారు. వీరితో పాటు జడ్పిటిసి దావుల వీరప్రసాద్, వైస్ ఎంపిపి మణిమాల, సర్పంచ్ నర్సింహరెడ్డి, నాయకులు శ్రీనివాస్, కూరం వెంకన్న, సైదులు, అశోక్, సోమేశ్వరరెడ్డి, పెద్ద గొల్ల గైగుల్ల లింగయ్య, సారి గొల్ల చంద్రయ్య, ఆలయ కమిటీ మెంబర్లు, యూత్ సభ్యులు, పూజగోళ్ల యాదవులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జి 05
ం లో
మంత్రి

# భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి : మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



నాగారం 19 ప్రభాతవార్త

భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కలెక్టర్ వెంకట్రావు, జడ్పి చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగందర్‌రావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుపచ్చ తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. దేశంలో అత్యధిక గ్రీన్ రెవల్యూషన్ సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో రాష్ట్రం మొత్తంలో రెండు కోట్ల 70 లక్షల మొక్కలు నాటించామని అన్నారు. ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో 10 శాతం గ్రీన్ బడ్జెట్‌కి కేటాయిస్తున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టారని ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా ఏడు కోట్ల 50 లక్షల మొక్కలను నాటామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రగతి నగర్ ఎస్సారెస్పీ కాలువ వెంబడి విద్యార్థులతో కలిసి 2700 మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి కిరణ్‌కుమార్, ఏపిడి పెంటయ్య, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు రజాక్, ఎంపిపి కూరం మణి వెంకన్న, వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్రవంతి సతీష్, వైస్ చైర్మెన్ రాంరెడ్డి, శ్రీనివాస్, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎస్సారెస్పీ పిచ్చయ్య, తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపిడిఓ శోభరాణి, సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిపిలు, జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణ పనులు



నేరేడుచర్లటౌన్ జూన్ 19 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణ పనులను సోమవారం ముమ్మరంగా చేపట్టారు. నేరేడుచర్లలో రహదారుల విస్తరణకు హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కృషితో ముఖ్యమంత్రి కెసిఆర్‌రూ.15 కోట్లు మంజూరు చేయగా విస్తరణ పనులు చేపట్టారు. విస్తరణలో భాగంగా ఇప్పటికే రామాపురం రోడ్డు 40 అడుగులు, పాత నేరేడుచర్ల రోడ్డు 40 అడుగులు విస్తరణ పనులు చేశారు. జాన్‌పహాడ్ రోడ్డు 66 అడుగుల విస్తరణ చేపట్టారు. గతంలో కొంతమంది యజమానులు 33 అడుగుల మేర ఉన్న నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించారు. గతంలో జాన్‌పహాడ్ రోడ్డు చివరి నుండి విస్తరణ పనులు చేపట్టగా నేడు స్థానిక ప్రధాన కూడలి నుండి విస్తరణ పనులు చేపట్టారు. దుకాణాల ముందు ఉన్న మెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ పనులను మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. గతంలో రహదారికి ఇరువైపులా వేసిన మార్కింగ్‌ను పరిశీలించారు. ఆయా దుకాణాల యజమానులు రహదారికి ఇరువైపులా 33 అడుగుల మేర స్వచ్ఛందంగా నిర్మాణాలను తొలగించుకోవాలని లేనిపక్షంలో తామే తొలగిస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం పాఠశాలలు పునః ప్రారంభించే సమయం కాబట్టి ఆయా దుకాణదారులు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, విద్యార్థులకు కావలసిన సామాగ్రిని కొనుగోలు చేసినందున ఈ రహదారి విస్తరణతో ఆటంకం ఏర్పడుతుందని పదిరోజుల తర్వాత విస్తరణ పనులుచేపడితే బాగుండేదని పలువురు వ్యాపారులు అభిప్రాయపడ్డారు.



# మంత్రి హరీష్‌రావు ఇలాఖాలో నిలిపివేయబడిన వైకుంఠదామం పనులు



మర్రిగూడ, జూన్ 19 ప్రభాతవార్త

ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఇంచార్జిగా వ్యవహరించినటువంటి ఇలాఖా అయిన మండల పరిధిలోని రాజాపేట తండా గ్రామపంచాయితీ వైకుంఠదామం నిర్మాణ పనులు హైకోర్టు ఆదేశాల మేరకు అర్ధాంతరంగా నిలిపివేయబడ్డాయి. 288 సర్వే నెంబర్‌లో ఇప్పటికే ఐదుసార్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ సంబంధిత అధికారులు మొక్కుబడిగా విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, నాయకుల ఆదేశాల మేరకు నిలిపివేయబడుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. గత నాలుగైదు సంవత్సరాలుగా సర్వే నెంబర్ 316 నుండి 288 సర్వే నెంబర్ వరకు నేనే గొప్ప అంటూ సంబంధిత బిఆర్‌ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించి సర్పంచ్ చేస్తున్న పనులను నిలిపివేస్తున్నారు. ఉప ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ తరుణంలో రాజాపేట తండాలో వారం రోజులకు పైగా స్థానికంగా ఉంటూ గ్రామాభివృద్ధికి, స్మశానవాటిక నిర్మాణ పనులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇటీవల నిర్మాణం ప్రారంభించిన స్మశానవాటిక పనులను గ్రామానికి చెందిన ఒక ఉన్నత ఆరోగ్యశాఖ అధికారి కనుసన్నల్లో మంత్రి తన్నీరు హరీష్‌రావు పనులు నిలిపివేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో పిల్లర్ల వరకు సాగిన పనులు హరీష్‌రావు ఆదేశాల మేరకు ఐదవసారి కూడా నిలిపివేయబడడం రాజాపేట తండా గిరిజన అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

# తెలంగాణ హరితహారం దేశానికే ఆదర్శం



## -ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ హారితహారం దేశానికే ఆదర్శమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. రాష్ట్రంలో ఏర్పాటు అయిన అత్యంత ప్రాధాన్యత పథకాల్లో తెలంగాణ హారతహారం ఒకటని, మన వారసులకు, రానున్న తరాలకు ఆస్తులను పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన ప్రకృతి పరిసరాలను అందించడానికి గొప్ప సంకల్పమే హారతిహారానికి పునాది అని అన్నారు. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా 2.43 కోట్ల మొక్కలను వివిధ శాఖల ద్వారా నాటినట్లు, 196 నర్సరీలను ఏర్పాటు చేసినట్లు, హరితహారం నిర్వహణ కోసం ఇప్పటివరకు 281.912 కోట్ల వ్యవయాన్ని వెచ్చించినట్లు, 270 పల్లె గ్రపతి వనాలను ఏర్పాటు చేసినట్లు, నియోజకవర్గం వ్యాప్తంగా 12.30 కిలోమీటర్లు మేర రహదాని వనాలు, అందులో 136.50 కిలోమీటర్లు బహుళ రహదారి వనాలను ఏర్పాటు చేసినట్లు, పర్యావరణ అవగాహన కోసం స్కూళ్లకు విస్తృతంగా వన దర్శిని కార్యక్రమం అటవీ శాఖ ద్వారా ఏర్పడిన ఏర్పాటు చేసినట్లు, రాష్ట్రంలో మన జిల్లాకు హరిత మిత్ర అవార్డు రూ.20లక్షల రావడం జరిగిందని అన్నారు. హారతి హారం ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరూ గ్రామాల్లో మొక్కలు నాటి భావితరాల భవిష్యత్తును కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, డీపీవో సునంద, వైస్ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో మానే ఉమాదేవీ, ఏపీడీ శ్యామల, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏటీఎం యాదగిరి, ఏపీవో లింగంపల్లి నర్సయ్య, కో.ఆప్షన్ సభ్యుడు రహమత్, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ జావేద్‌హుస్సేన్, సర్పంచ్‌లు ఇమ్మడి మల్లప్ప, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, ఎంపీటీసీ గిద్దె కరుణాకార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, నాయకులు సింగం వెంకటేశం, మేకల బాలకృష్ణ, భాస్కర్‌నాయక్, గుంటి శ్రీశైలం, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# శాంతిభద్రతలకు ప్రజలు సహకరించాలి



## - ట్రైనీ ఐపిఎస్ శివం ఉపాధ్యాయ

**బొమ్మలరామారం ప్రభాతవార్త :** శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలని ట్రైనీ ఐపీఎస్ శివం ఉపాధ్యాయ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఎస్‌హెచ్‌ఓగా మూడు నెలల పాటు సేవలు చేస్తానని ఆయన సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐపీఎస్ ట్రైనింగ్‌లో భాగంగా ఎస్ఐగా బొమ్మలరామారం స్టేషన్‌కు వచ్చానని తెలిపారు. ప్రజలకు తమ జరిగిన అన్యాయాన్ని నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ ఫిర్యాదు చేయాలని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలంటే భయాందోళన గురి కావద్దని ఆయన అన్నారు. కింది స్థాయిలో నేరాలను, ప్రజలు కావాల్సిన న్యాయాన్ని అందించడానికి ఈ ట్రైనింగ్ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మూడు నెలల కాలం పూర్తయిన తర్వాత రెండు నెలల కాలం ట్రైనింగ్ ఉంటుందని, అనంతరం రాచకొండ పరిధిలో ఎస్పీగా సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సిబ్బంది సహకారం తీసుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ జనార్ధన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో కన్నులపండువగా హరితోత్సవం






## -పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్ తివారీ

**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం కలెక్టర్‌రేట్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డీ.శ్రీనివాసరెడ్డి, జిల్లా అదికారులు మొక్కలు నాటారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఉద్యానవన శాఖ వారి ఆధ్వర్యంలో నిర్మించిన పూల మొక్కలు పెంచే షెడ్ నెట్‌ను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్మించిన వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అధికారి నాగిరెడ్డి, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి భూక్య నాయక్, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్, భువనగిరి మున్సిపల్ కార్పొరేషన్ నాగిరెడ్డి, ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మీ, జిల్లా సహాకార అధికారి పరిమల, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సాహితి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య,కలెక్టరేట్ పరిపాలనఅధికారినాగేశ్వరాచారి,ఉద్యోగులు,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లడ్ డోనర్స్ నెట్వర్క్ వెబ్సైట్‌ను ప్రారంభించిన కలెక్టర్



**భువనగిరి, ప్రభాతవార్త :** భువనగిరి కలెక్టరేట్ హాల్‌లో నవభారత్ అసోసియేషన్ రూపొందించిన యువర్స్ ట్రూలీ యాదాద్రి బ్లడ్ డోనర్స్ నెట్‌వర్క్ వెబ్‌సైట్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. రక్తదానం చేయాలనుకునే వాళ్ళకు, రక్తం అవసరం ఉన్న వాళ్ళఖు ఈ వెబ్‌సైట్ ఒక మంచి ప్లాట్‌ఫాంగా ఉపయోగపడుతుందని, జిల్లా ప్రజలందరూ రిజిష్టర్ అవ్వాలని కోరారు. జిల్లాలో నవభారత్ యూత్ అసోసియేషన్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ థివారీ, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సరగడ కరుణ్, యూత్ సభ్యులు సత్యసాయి, అవినాష్, విశాల్‌రెడ్డి, నవీన్, నరహరి, సిద్దులు, మణికంఠ, వినయ్, అరుణ్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హరితహారం దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే



**చౌటుప్పల్, జూన్ 19 ప్రభాతవార్త**

తెలంగాణ హరితహారం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ హరితోత్సవంలో భాగంగా సోమవారం దండుమల్కాపురంలో హరితహారంలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను, జాతీయ రహదారి నుంచి గ్రామంకు వచ్చే రోడ్డును డబుల్ రోడ్డు విస్తరణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ఘననీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. సర్పంచు వెల్వర్తి యాదగిరి, ఎంపిటిసి శ్రీనివాస్‌రావు, ఉప సర్పంచు మల్కాజిగిరి కృష్ణ, ఎంపిడిఓ సందీప్, ఎంపిఓ నర్సింహారావు, ఎపిఎం, డిపిఎం, ఎపిఓ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, భూదేవి, సాయికిరణ్, బల్వంతరెడ్డి, దేప శ్యామ్, నర్సింహా, కృష్ణ తదితరులున్నారు.

# నారాయణపురంలో హరితహారం



**సంస్థాన్‌నారాయణపురం, జూన్ 19 ప్రభాతవార్త**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితహారంలో గంధీనగర్ తండాకు వెళ్లే దారిలో ఎంపిటిసి గాలయ్య చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం

రామన్నపేట, జూన్19 ప్రభాతవార్త

మండల స్వర్ణకార సంఘం భవనానికి స్దానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిధులు మంజూరు చేయడం పట్ల మండల స్వర్ణకార విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలుసుకుని కృతజతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అద్యక్షులు కన్నెగంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ సంఘం భవనం శిధిలావస్దకు చేరడంతో సమచారం ఎమ్మెల్యేకు తెలియజేయడంతో వారు స్పందించి 10 లక్షల రూపాయలు సి.డి.ఎఫ్ నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు. బి.సి కులాలకు ఇచ్చే లక్ష రూపాయల స్కీములో స్వర్ణకారులకు 55సంవత్సరాల పరిమితిని పెంచాలని, దీంతో పాటుగా దరఖాసు చేసుకునే తేదీని పొడగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అద్యక్షులు మారోజు అనంతచారి, చొల్లేటి చంద్రశేఖర్‌చారి, ఆకవరపు శ్రీనివాసచారి,



శ్రీరామోజు నర్సింహాచారి, మారోజు రాఘవచారి, రామోజు నాగభూషణాచారి, కొల్లోజు నరసింహచారి, కంజోజు పాండురంగాచారి, చొల్లేటి ప్రభాకరాచారి, కన్నెగంటి ప్రభాకరచారి, తంగెళ్ళపల్లి అంజయ్యాచారి, కూరెళ్ళ రామకృష్ణాచారి, కూరెళ్ళ కనకాచారి, మారోజు వెంకటేశ్వర్లచారి, భాస్కరచారి, చంద్రమౌళిచారి తదితరులు పాల్గొన్నారు.

# బిసీలు ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయి వరకు రావాలి

తిప్పర్తి, జూన్ 19, ప్రభాతవార్త:

బిసీలు ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయి వరకు రావాలని డాక్టర్ బాబాసాహెచ్ ఇచ్చిన ఓటు హక్కుతో తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం బిసిలకు మరోసారి మోసం చేయడానికి సిద్దమవుతున్నారని వారు అన్నారు. విద్యార్థులు యువకులు ఆత్మబలిదానాలతో ఏర్పడిన తెలంగాణ తెలంగాణ వస్తే నిధులు నియామకాలు వస్తాయని కొలువులు వస్తాయని అనుకున్నారని అన్నారు. యువకులు ఈరోజు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వాచ్చక నిరుద్యోగ భృతి 2016లో ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాడని అన్నారు. 2017లో బిసి కార్పొరేషన్ నల్లగొండ జిల్లాలో 44వేల మందికి అప్లై చేయించుకున్నారు. కానీ 2018 తర్వాత కేవలం 12000 మందికి 50వేల చొప్పున రుణాలు ఇచ్చారని అన్నారు. కెసిఆర్ మాయ మాటలకు మోసపోవద్దని సూచించారు. లక్ష రూపాయల ప్రకటనతో బిసి యువకులకు



ఎమ్మెల్యేల చుట్టూ తిరిగి వారిపై మలుపుకునే విధంగా చూసి మోసం చేస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయి వరకు రావాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కుతో పాలకులకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుండా వినయ్ కుమార్, ధర్మబోయిన గంగాధర్, వంగూరి రవికుమార్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమేష్, రవి ు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

చింతపల్లి,19జూన్,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర నగర్‌లో రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను సోమవారొం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్‌కుమార్ ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండల ప్రజల పక్షాన,కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తల పక్షాన రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.దేశంలో అత్యంత ప్రజాధరణ పొందిన ప్రజా నాయకుడు అని కొనియాడారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో , రాష్టంలో అధికారంలోకి రావడం తథ్యం అని, రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఖలీల్‌బేగ్, జగదీష్,మల్లేష్, బాదేపల్లి



శ్రీకాంత్, రహీమ్, రషీద్, అంగిరేకుల శ్రీకాంత్, అశోక్, తాళారి శ్రీను, రాజేష్, శేఖర్, పాలకొల్లా కృష్ణ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ హరితోత్సవం

•చండూరు,19జూన్,ప్రభాతవార్త:

చండూరు పట్టణ కేంద్రంలోని 6వ వార్డులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారొం తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల



ప్రభాకర్‌రెడ్డి పాల్గొని, మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళతో కలిసి పార్కులో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పచ్చదనాన్నిపెంపొదించేందుకు,అటవీ విస్తీర్ణం పెంచడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి కెసిఆర్ హరితాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. సింగిల్ విండో చైర్మన్ కోడి సుష్మ వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, కోఆప్ష సభ్యులు ఎండి ముజ్జు, యండి వహీద్, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, మాజి అంగడిపేట మాజి సర్పంచ్ నలగంటి మల్లేష్, వివిద హోదాలలో ఉన్న నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షుల నియామకం

చండూరు,19జూన్,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు చండూరు మండలం కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడుగా బుర్కల దశరథ గౌడ్, చండూరు పట్టణ అధ్యక్షుడుగా గండూరి నరసింహ ముదిరాజ్‌లు నియామకమయ్యారు. ఈ మేరకు జిల్లా బిసి చైర్మన్ జిల్లపల్లి పరమేష్ వారికి నియామక పత్రం అందజేశారు. మీ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన మునుగోడు ఇన్చార్జ్ పాల్వాయి స్రవంతి, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు పున్న కైలాష్, రాపోలు జయప్రకాశ్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్‌నేత,మాజి ఎంపిటిసి నేర్లకంటి రవికుమార్, మేకల సాగర్‌రెడ్డి, సోము లింగస్వామి, గంటెకంపు అశోక్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

గుర్రంపోడ్, జూన్ 19, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన నాగార్జునసాగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ సయ్యద్ కుమార్తె వివాహం గుర్రంపోడ్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరగగా వివాహ మహోత్సవానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ హాజరై నూతన వధూవరునలు ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెలుగు రవి, యువజన అధ్యక్షుడు కుప్ప పృద్వీరాజ్, మైనార్టీ అధ్యక్షులు షేక్ సిరాజ్, సర్పంచ్ బద్రియాదయ్య, సీనియర్ నాయకులు తరి వెంకటయ్య, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, మండల యువజన నాయకులు సైదిరెడ్డి, ఇస్మాయిల్, షేక్ మున్నీర్, బాణాల రామకృష్ణారెడ్డి, పుట్టపాక వెంకట్, కుందారపు యాదగిరి, భాష్యం సురేష్, నాగరాజు, కున్‌రెడ్డి శంకర్‌రెడ్డి, యాదగిరి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం దేశానికి తలమానికం జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశంరామ్‌రెడ్డి

తిప్పర్తి, జూన్ 19, ప్రభాతవార్త:



తెలంగాణ ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ మాస పుత్రికగా చేపట్టిన తెలంగాణ హరితహారం కార్యక్రమంలో రాష్ట్రమంతా పచ్చదనం పరుచుకున్నదని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామలింగాలగూడెం తిప్పర్తి మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ పరిధిలోని హరితహారం కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం సంకల్పంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన కోరారు. ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి లింగారావు ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్, రామలింగాలగూడెం సర్పంచ్ ముత్తినేని శ్రీదేవి, జంగారెడ్డిగూడెం, ఎంపిటిసి అనూష నాగేశ్వర్‌రావు, ఉప సర్పంచ్ కమ్మంపాటి కృష్ణయ్యగౌడ్, జాకటి మోష, సంబంధిత అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కేతేపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:



రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కేతేపల్లి మండల కేంద్రంలో వేదాసు వెంకయ్య ఆధ్వర్యంలో భావిత ప్రధాని రాహుల్ గాంధీ 53వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు అయ్యే విధంగా జోడు యాత్ర ప్రభావంతో రాహుల్ గాంధీ కష్టంతో ప్రభుత్వ ఏర్పాటు చేసినందున పాలాభిషేకం చేసి మరియు పండ్లు పంపిణీ చేసినారు. ఈకార్యక్రమంలో టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరి ఎండి యూసుఫ్‌జానీ, గ్రామశాఖ అధ్యక్షులు ముత్తయ్య యాదవ్, మట్టి అంతయ్య, దండు ఎల్లయ్య, మహిళా నాయకురాలు భయ్యా ముత్తయ్య, దోమనపల్లి రాములు బంధచిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా తెలంగాణ హరితోత్సవం

*గుర్రంపోడ్, జూన్ 19, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గుర్రంపోడ్ మండలం పాల్వాయి గ్రామంలో తెలంగాణ హరితోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి ఆకుపచ్చ చీర కట్టుకున్నట్టు భూమి తల్లికి పచ్చని రంగేసినట్టు ఇప్పుడు ఎక్కడ చూసినా పచ్చని చెట్లతో తెలంగాణ ప్రాంతం అలరారుతున్నది. దశాబ్దాలపాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం నేడు పచ్చని పంటలతో, మైదాన ప్రాంతం నిండుగా దట్టమైన చెట్లతో మూడముచ్చటగా ఉన్నది ఎనిమిదేండ్లలో వాటిని 273.33కోట్ల మొక్కలతో పురి విప్పిన నెమలి వలే తెలంగాణ పచ్చని చెట్లతో నాట్య మాడుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా కూడా మొక్కలు లేని మైదాన ప్రాంతం కనిపించడం లేదు అంతలా తెలంగాణ హరితమయం అయిందంటే అతిశయో ఇందంతా ఒకటి రెండేండ్లలో సాధ్య పడలేదు. అంత సులభంగా విజయం దక్కలేదు. ఉమ్మడి పాలనలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణను బంగారు మార్చుకొనేందుకు సిఎం కేసిఆర్ అనేక పథకాలకు అంకురార్పణ చేశారు. భవిష్యత్తు తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలి, నివాస యోగ్యమైన



పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే సిఎం కెసిఆర్ గొప్ప సంకల్పం నుంచి పుట్టినదే తెలంగాణకు హరితహారం పథకం అని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మరియు గ్రామ సిబ్బంది వార్డు మెంబర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*తిరుమలగిరి 19 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ప్రజలకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు అవిశ్రాంతంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత జోడో యాత్ర భారత ప్రజలకు భరోసాగా నిలిచిందన్నారు. ఈ యాత్రతో ప్రజా వ్యతిరేక బిజెపి, బిఆర్ఎస్ పాలకుల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశ ప్రజలు నేడు రాహుల్ గాంధీ వైపు చూస్తున్నారని రాహుల్ గాంధీతోనే ఈ దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్న నమ్మకంతో ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో ప్రధాని మోడీ కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య అంతరాలు సృష్టించి ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేశారని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అమ్ముతున్నారని డిజీల్,



పెట్రోల్, గ్యాస్ ధరలు అధికంగా పెరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పేరాల వీరేష్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందకూరి అంబేద్కర్, మైనార్టీ సెల్ చైర్మెన్ మహ్మద్ హాఫీజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గంట అమరేందర్‌రెడ్డి, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, మండల ఎస్టీ సెల్ చైర్మెన్ ప్రేమ్‌ప్రసాద్, కౌన్సిలర్ భాస్కర్, సర్పంచ్ రామోజీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన మల్లయ్య, రాములునాయక్, రాందన్, విశ్వేశ్వర్, శ్రీను, బాలకృష్ణ, సుధాకర్, భాస్కర్, నరసింహ, సుధాకర్, వంశీ, ఉపేందర్, నరేష్, మధు, రవి, వెంకన్న, నాగేంద్రచారి, యశ్వంత్, కళ్యాణ్, వెంకన్న, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

*రామన్నపేట, జూన్19 ప్రభాతవార్త*

రాబోయే ఎన్నికల్లో అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎం.పి.టీ.సి సాల్వేరు అశోక్, కాంగ్రేస్ పార్టీ పట్టణ అద్యక్షులు ఎం.డి జమీరుద్దీన్‌లు స్పష్టం చేశారు. ఏ.ఐ.సీ.సి మాజీ అద్యక్షులు రాహూల్ గాంధి జన్మదినోత్సవ వేడుకలను సోమవారం కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేకును కట్‌చేసి కార్యకర్తలకు అభిమానులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన ఘనత రాహూల్‌గాంధీకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఎజాస్, గురుకు శివ, బట్టె కృష్ణమూర్తి, సంగిశెట్టి బాబు, మేడి శంకరయ్య, నోముల లింగస్వామి, గండాల రమేష్ పాల్గొన్నారు.



## ప్రజా సేవకే లయన్స్ క్లబ్

*శాలిగౌరారం 19 ప్రభాతవార్త*

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా అవసరాల కల్పనలో లయన్స్ క్లబ్ సేవలు ముందంజలో ఉన్నాయని లయన్స్ క్లబ్ రాష్ట్ర జిఎస్‌టి మల్టీపుల్ కో ఆర్డినేటర్ గోలి అమరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిఎంఆర్ ఫంక్షన్‌హాల్లో శాలిగౌరారం లయన్స్ క్లబ్ మొదటి చార్టర్ నైట్ నూతన కమిటీ ప్రమాణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని శాలిగౌరారం నూతన అధ్యక్షుడిగా మారం వేణుగోపాల్‌రెడ్డిని కార్యవర్గాన్ని ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ పనిచేస్తుందని అన్నారు. ఎక్కడ ఏలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడిన అన్ని వర్గాల ప్రజలకు సేవలు చేయడంలో ఆదుకోవడం లయన్స్ క్లబ్ అగ్రభాగాన ఉంటుందన్నారు. శాలిగౌరారంలో లయన్స్ క్లబ్ ఏర్పడి సంవత్సరంలోనే దాదాపు 150 కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. కుట్టు శిక్షణ, డెడ్‌బాడీ ఫ్రీజర్ ఏర్పాటు చేయడాలన్ని అమరేందర్‌రెడ్డి గర్వించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్, పి.డి.జి. యానాల మోహన్‌రెడ్డి, జిల్లా జిఎల్‌టి కో ఆర్డినేటర్ కె.వి.ప్రసాద్, జిల్లా జిఎస్‌టి కో ఆర్డినేటర్ జెల్లా దశరథ, రీజన్ చైర్మెన్ దాచేపల్లి ప్రకాష్, బచ్చుపల్లి రవిందర్‌రావు, జోన్




చైర్మెన్ ఎర్ర శంభులింగారెడ్డి, రావిరాల అశోక్, పుట్ట వెంకన్న, డిసిలు బాణాల రాంరెడ్డి, దేవరశెట్టి పెద శ్రీనివాస్, యానాల రజనీకాంత్‌రెడ్డి, గంట అంజిరెడ్డి, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, మారోజు వెంకటచారి, చామల మహేందర్‌రెడ్డి, బచ్చు ఆంజనేయులు, గుండ్ల రాంమూర్తి, ఆకవరం అశోకచారి, చిర్రబోయిన శ్రీనివాస్, శేఖర్‌బాబు, వడ్లకొండ భిక్షం, డెంకల సత్యనారాయణ, యారాల పద్మ, నిమ్మల ఆంజనేయులు, దామెర్ల శ్రీనివాస్, రామడుగు వెంకట్రామశర్మ, కొడవటికంటి సుబ్రహ్మణ్య శర్మ, రామలింగయ్య శర్మ, కరుణాకర్, రమేష్, ప్రణయ్ తరంగ్, వెంకటరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

*చండూరు,19జూన్,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజి మండల పార్టీ అధ్యక్షుడు గండు వెంకట్‌గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నా లింగయ్య యాదదవ్, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ బురకాల భిక్షమయ్యగౌడ్, మాజి ఎంపిటిసిలు రాపోలు నారాయణ, దోమలపల్లి జంగయ్య,ఎరుకల శ్రీను, బూరుగు శ్రీనివాసులు,సంఘపు సురేష్,బొమ్మరగోని వెంకటేశం, నక్కపోతే సురేష్, గుండూరి నరసింహ, దోజర్ నరసిరెడ్డి, సోము లింగస్వామి, బురకల దశరథ, సాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలు

*శాలిగౌరారం 19 ప్రభాతవార్త*



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, అడ్వకేట్ యుగేందర్, ఎంపిటిసిలు నోముల జనార్ధన్, నక్క శంకరమ్మ మల్లేష్, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి బోడ విజయ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేష్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు పాకాల సతీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నరేష్, బిసి సెల్ జిల్లా కార్యదర్శి నిమ్మల కృష్ణ, ఎన్ఎస్‌యుఐ మండల ఉపాధ్యక్షుడు కట్టకుంట్ల రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు వంగూరి వెంకన్న, కడారి అంజయ్య, రంగు భిక్షం, నరిగె శంభయ్య, దానయ్య, వీరయ్య, జానీ, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అన్నెబోయిన అనిల్, యూత్ కాంగ్రెస్ నాయకులు అంజి, హరినాగరాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కృతిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన

*పెద్దవూర, జూన్ 19 ప్రభాతవార్త:*



వెల్మగూడెం గ్రామంలో గోపాలమిత్ర సెంటర్ పరిధిలో కృతిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శనను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్యనిర్వహణ అధికారి పాశం శ్రీనివాస్‌రెడ్డి హాజరై తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సంస్థ ద్వారా రైతు ఇంటికి వచ్చి కృత్రిమ గర్భధారణ చేయడం పాడి - పరిశ్రమ మీద రైతుకు అవగాహన కల్పించారు. ఎన్ఏఐపి కార్యక్రమం దా ్వరా రైతులకు ఉచితంగా ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ చేసి నాలుగు విడతల్లో నాణ్యమైన మేలు జాతి దూడలను పుట్టించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామసర్పంచ్ నరాల కొండయ్య, ఎంపిటిసి గోన వివేకరావు, సూపర్‌వైజర్ నడ్డి బాలరాజుయాదవ్, గోపాలమిత్రులు శ్రీనాథ్, నాగయ్య, సతీష్, నాగార్జున, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో తెలంగాణ హరితోత్సవ కార్యక్రమం

*గుర్రంపోడ్, జూన్ 19, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో తెలంగాణ హరితోత్సవ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొబేషనరీ ఐపిఎస్ శేషాద్రినిరెడ్డి పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో అడీషనల్ ఎస్పి కె.ఆర్.కె. ప్రసాద్‌రావు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చెట్లను పెంచడం ద్వారా మానవాళిక ఎంతో దోహదపడుతుందన్నారు. (వృక్షో రక్షతి, రక్షిత) చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి కాబట్టి ప్రతి ఒక్కరూ చెట్లను నాటి ప్రాణ వాయువు పెంచి వాతావరణాన్ని కాపాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అడీషనల్ ఎస్పి హనుమంతరావు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐలు, ఆర్ఐలు, యస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమంలా మొక్కలు నాటాలి

చింతపల్లి,19జూన్,(ప్రభాతవార్త):

వర్షాలు సమృద్ధిగా కురవాలంటే ప్రతి ఒక్కరూ ప్రజా ఉద్యమంలా మొక్కలు పెంచాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జెడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం తెలంగాణ హరిత దినోత్సవం సందర్భంగా మండలంలోని శాంతపూరి తండా,గొల్లపల్లి గ్రామాలలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారానికి సిఎం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. చెట్లు పెరగటం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గి, స్వచ్ఛమైన పర్యావరణం, వాతావరణం ఏర్పడతాయని,మానవ మనుగడకు చెట్లు దోహదపడతాయన్నారు.రాష్ట్రంలో అటవీప్రాంతాన్ని పెంచడానికే సిఎం కెసిఆర్ హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్నతనంనుండే మొక్కల ప్రాముఖ్యతను తెలుపుతూ పెంచాలన్నారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కేతావత్



బంగారి జగన్‌నాయక్, ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,ఉప సర్పంచ్ నక్కమోని ప్రేమలత పరమేష్, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,యంపిడివో రాజు,స్పెషల్ ఆఫీసర్ రుగుణదేవి,విద్యుత్ ఏఈ మురళి కృష్ణ,ఎంపివో వెంకన్న, ఏపివో శౌరిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు బాలు యాదవ్,స్వాతి, టిఏలు రాజు,పద్మ,ఏఈవో అపర్ణ,బిఆర్ఎస్ నాయకులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెట్లను నాటడంలో అశోకుడి చరిత్రను తిరగరాసిన కెసిఆర్

మాడ్గులపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త)

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి పాల్గొని మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాటాల్డుతూ దేశంలో అంతరించిపోతున్న వృక్షసంపదను పెంపొందించి భావితరాల బంగారు భవిష్యత్తుకోసం ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ హరితహారం కార్యక్రమం చేపట్టి కోట్లాది మొక్కలను నాటి సంరక్షించడం జరిగిందన్నారు. భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ హరితహారం కార్యక్రమం చేపట్టి కోట్లాది మొక్కలను నాటి సంరక్షించడం జరిగిందన్నారు. భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని గొప్ప ఆలోచన చేసి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. అశోకుడు చెట్లు నాటించెనని గత చరిత్ర పుస్తకాలలో చదివామని నేడు కెసిఆర్ హరితహారం కార్యక్రమంతో అశోకుణ్ణి మించి 10822 కోట్లు ఖర్చుచేసి హరితహారంలో మొక్కలను నాటడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో హరితహారం



నర్సరీలను ఏర్పాటుచేసి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటుచేసి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుకోవడం జరిగిందన్నారు. అశోకుడి తర్వాత ఆచరిత్రను తిరగరాసింది కెసిఆర్ మాత్రమేనని ఈరోజుకోసం కాకుండా రాబోవుతరాలు బాగుండాలనే గొప్ప ఆలోచన చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. హరితహారంలో అందరూ భాగస్వాములై మొక్కలు నాటి మన బిడ్డలను కాపాడుకున్నట్లు మొక్కలను కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పోరెండ్ల సునీత, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ హామీని అమలు చేయాలి

## రైతు సంఘం రాష్ట్రనాయకుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి

మాడ్గులపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల రుణాలు ఒకేసారి మాఫీ చేసి కొత్తగా బ్యాంకు రుణాలు ఇప్పించాలన్నారు. ధరణిలో ఉన్న సమస్యలను పరిష్కరించి భూములను రీసర్వే చేసి కొత్త రికార్డులు రూపొందించి ఇబ్బందుల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఇంచార్జి తహశీల్దార్ శివశంకర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో




తెలంగాణ రైతు సంఘం నాయకులు ముత్తరెడ్డి నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, సీతారాంరెడ్డిలతోపాటు రైతులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ మంచినీరు కలుషితం,త్రాగునీటి ఇక్కట్లు

చింతపల్లి,19జూన్,(ప్రభాతవార్త):

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ తాగునీరు పైపులైన్‌ల ద్వారా ఇంటింటికి సరఫరా అవుతుండగా, చింతపల్లి మండల పరిధి అనాజిపురం గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో మాత్రం పూర్తిగా నీరు కలుషితంగా మారింది.ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ కింద ఇంటింటికీ త్రాగునీటిని అందిస్తున్నారు. అనాజిపురం గ్రామ సమీపంలో గత 6నెలలుగా మిషన్ భగీరథ పైపులైన్ పగలడంతో కలుషితమవుతున్న నీటిని తాగుతున్న ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడాల్సి వస్తుందో అని భయభ్రాంతులకు గురి అవుతున్నారు.గత ఆరు నెలలక్రితం మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నీరు వృధాగా పారుతూ కుంటను తలపిస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు.త్రాగునీటి సమస్య తీర్చేందుకు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైపులైన్‌లు పగిలి మంచినీరు కలుషితం అవుతున్న విషయం పలుమార్లు సంబంధి



అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే అధికారులు స్పందించి మంచినీరు కలుషితం కాకుండా పైపులైన్‌లు సరిచేయాలని కోరుతున్నారు.

# హరితహారంలో పాల్గొన్న పల్లె రవికుమార్ గౌడ్

చండూరు,19జూన్,(ప్రభాతవార్త):

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చండూరు మండలం పుల్లెంల,బంగారుగడ్డ గ్రామాలలో జరిగిన తెలంగాణ హరితోత్సవంలో కల్లు గీత కార్మిక కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ పాల్గొని ఖర్జూర,ఈత చెట్లను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో విరివిగా కర్జూర,ఈత చెట్లను పెంచడం వల్ల గీత అన్నలకు చాలా లాభదాయకంగా ఉంటుందని ,మున్ముందు నీరా తయారికి రాష్ట్ర ప్రభుత్వం సిఎం



కెసిఆర్ గీత కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లెంల సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి,బంగారుగడ్డ సర్పంచ్ పల్లె వెంకటయ్య, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ బి.సంతోష్,ఎక్సైజ్ సిఐ మల్లయ్య, ఎస్ఐ గురవయ్య, ఎస్ఐ అఖిల్, బిఆర్ఎస్ మండల నాయకులు బొడ్డు సతీష్ గౌడ్, చెర్కులింగం గౌడ్, బొబ్బల శ్రీనివాస్‌రెడ్డి, పాలకూర రాములు, గుండు కేశవులు గౌడ్, బోయపెల్లి శంకర్‌గౌడ్, నకిరేకంటి రాములు, ఇరిగి హరికాంత్, పోల్లే లోకేష్, గీత కార్మికులు పాల్గొన్నారు.

# కుర్మేడులో ఘనంగా హరితోత్సవ వేడుకలు

చింతపల్లి,19జూన్,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండల పరిధి. కుర్మేడు గ్రామంలో తొమ్మిదోవిడత తెలంగాణ హరితోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 33శాతం అటవీ విస్తీర్ణ లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా వలురకాల మొక్కలు నాటి, ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జి.వంశీ,వార్డు సభ్యులు,కోఆప్షన్ సభ్యులు,గ్రామ స్థాయి ఉద్యోగులు ,ఉపాధిహామి కూలీలు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా, (ప్రభాతవార్త. జూన్ 19:



గ్రామాల అభివృద్దే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం యాచారం గ్రామంలో సీడీపీ ఎమ్మెల్సీ నిధులు 5 లక్షల రూపాయలతో నిర్మించే మట్టి రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుమతిపురుషోత్తం, సర్పంచ్‌లు చేదురుపల్లి రాములుగౌడ్, రవీందర్‌రెడ్డి, గోనే నరేందర్‌రావు, ఇరిగి శ్రీను, వేముల కొట్టయ్య, కోట వెంకన్న, నిమ్మల వేణుగోపాల్‌రెడ్డి, ముక్కపాటి మనోహర్‌రావు, నిమ్మల దాకల్‌రెడ్డి, నిమ్మల నిరంజన్‌రెడ్డి, కిలారి శ్రీను, సతీష్, ఈదయ్య, చిట్టిమళ్ల జానయ్య, కరీం, కరీంపాషా, మదార్, ఖజిని, కొమ్మగోని లక్ష్మయ్య, కేవీ శంకర్, అంజాద్, నాతుగయ్య, యాదయ్య, భీమ్లానాయక్ , గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహూల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనవత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో రాహూల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొనపూర్ ఉపసర్పంచ్ చాడభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, సర్పంచ్ బానోత్ బిచ్చునాయక్, మండల బీసీ సెల్ మండల అధ్యక్షులు రామగోని వెంకటేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు పట్టు నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అసద్‌బీగ్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పవన్‌రాజ్, మండల ఉపాధ్యక్షులు బొతరాములు, మండల నాయకులు మహిపాల్‌రెడ్డి, హన్మాద్‌రావు, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ వినోద్‌నాయక్, బీసీ సెల్ కార్యదర్శి ఐల్లేష్, వార్డు సభ్యులు సతీష్, యూత్ నాయకులు సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు వల్లపు రమేష్, నాగయిపల్లి శివరాములు, ఐల్లేష్, సుధాకర్, బాల



నర్సింహా, నాయకులు, మహేందర్‌నాయక్, సుదర్శన్‌గౌడ్, లక్ష్మణ్, రాములు, రాజు, వీరేశం, నాగేష్, రమేష్, శ్రీను, ఆగబూసి, రవి, నీల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహూల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహూల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవినిమల్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండెగోని రామచంద్రగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మరిపెద్ది మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ ముద్దం జయశ్రీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, మండల కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, లింగాల నర్సిరెడ్డి, తీగల నర్సింహారెడ్డి, బుంగపట్ల యాకయ్య, ఎన్.ఎస్.యూ.ఐ మండల నాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్, గూడూరు సత్యనారాయణరెడ్డి, మెంట యాదగిరి, అన్నపు నర్సింహా, కందుకూరి మురళి, దొడ్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## భట్టిని కలిసిన ఎంపిపి, ఐజెయు అధ్యక్షులు

**కొండమల్లేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర సిఎల్‌పి నాయకులు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సుమారు 100రోజుల నుంచి దిగ్విజయంగా సాగుతున్న తరుణంలో భాగంగా వారిని ఇండియన్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డిలు నల్లగొండలో మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించి వారితో పాటు భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భట్టి విక్రమార్క కొండమల్లేపల్లి మండలంలో పాదయాత్ర జరిగిన తీరు పాదయాత్ర విజయవంతం చేయడానికి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి చేసిన కృషిని కొనియాడారు. పాదయాత్ర జరిగే క్రమంలో కొంతమంది లబ్ధిదారులు దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవలు భట్టి ముందుకు తేవడం, దానిని భట్టి గుర్తుచేస్తూ ఎంపిపిని అభినందించడం జరిగింది. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్యం థాక్రేను కలిసి కొండమల్లేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాము చేపడుతున్న చర్యలు, అనుసరిస్తున్న విధానాలు చేస్తున్న సేవా కార్యక్రమాలు అన్నిటి గురించి కూలంకషంగా చర్చించడం జరిగింది. అనంతరం థాక్రే ఎంపిపి చేస్తున్న సేవలను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో ఇంకా చేయాలని మీరు వ్యక్తిగతంగా చేసే సేవలు పార్టీకి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. వీరితోపాటు కొండమల్లేపల్లి మండల వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు ముడావత్ మంగ్యానాయక్ ఉన్నారు.

## ఘనంగా రాహూల్‌గాంధీ జన్మదిన వేడుకలు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలో రాహూల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బర్డ్ డే వేడుకలు రామాజీపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్దులు, మొగిలిపాక నరేష్, కృష్ణ స్వామి, గంధమల్ల గంగయ్య, ముగిపాక శంకర్, జహంగీర్‌గౌడ్, నమిలే కేశవులు, నమిలే శ్రీశైలం, కోలా యాదగిరి, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీని వెంటనే చేయాలి -సీపీయం

**భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రావడం కోసం రైతన్నకు ఇచ్చిన రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలని సీపీయం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పోచంపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీయం మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రావడం కోసం రైతాంగానికి అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని అన్నారు. ఇప్పటికైనా ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రైతు రుణమాఫిని చేస్తామని సంవత్సరాలు గడుస్తున్నా ఏ మాత్రం చేయకుండా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వారు అన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతాంగానికి ఇచ్చిన హామీ రుణమాఫీని లక్ష రూపాయలను హామీ వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ధాన్యాన్ని రైతుల నుండి సేకరించి రోజులు గడుస్తున్నా తిరిగి నాటు వేసే సమయం వచ్చినా కూడా రైతు ఖాతాలలో ఇంకా డబ్బును జమ చేయలేదని మండిపడ్డారు. వెంటనే స్పందించి రైతులకు ధాన్యం సేకరించిన డబ్బులను వెంటనే ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, బుగ్గ లక్ష్మయ్య, గంగాదేవీ, సాయినాథ్, దుబ్బా, జగన్, ఎస్కే అలీ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

**వలిగొండ ప్రభాతవార్త:**

మండలంలోని లోతుకుంటకు చెందిన గోగు ఐలయ్యకు చెందిన పాడి గేదె రోజు మాదిరిగా మేతకు వెళ్లి ఆ గ్రామంలోని మూసి వాగు ప్రాంతంలో నీరు త్రాగడానికి వెళుతుండగా అక్కడ ఉన్న విద్యుత్ వైర్లు తగిలి షాక్ కొట్టడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఆ గేదె విలువ సుమారుగా రూ.80వేల వరకు ఉంటుందని బాధితున్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## మిల్క్ కలెక్షన్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ సునీత

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



యాదగిరిగుట్ట మండల వంగపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మిల్క్ కలెక్షన్ సెంటర్‌ను సోమవారం ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి, నార్మక్ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మిల్క్ కలెక్షన్ సెంటర్, చైర్మన్ శ్రీశైలం, డైరెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీషుని సేవలో ప్రముఖులు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారిని సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంతకల్ శాసనసభ్యులు వై.వెంకటరామిరెడ్డి, కే.వెంకట్ రామిరెడ్డి ఐఏఎస్‌లు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం యాదగిరిగుట్ట దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించారు. దేవాలయ అద్భుత కట్టడాలను చూసి మంత్రముగ్ధులయ్యారు.

## రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

**మోత్కూరు, ప్రభాతవార్త :**

ప్రతి సోమవారం శ్రీరామలింగేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం సోమవారం ఆలయ కమిటీ సభ్యులు అభివృద్ధి కమిటీ సభ్యుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండెగోని రామచంద్రగౌడ్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకన్న, అభివృద్ధి కమిటీ మెంబర్‌లు, మర్రి ఆనందం, ఉయ్యాల అంజయ్య, పోల శ్రీను, దొడ్ల యాదగిరి, మణిపెళ్ళి రంగయ్య, నిమ్మల శ్రీనివాస్, బంధాలపు పవన్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల అయిలయ్య

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నక్కల బాలమల్లయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమోల వెంకటేశం, నాయకులు పోరెడ్డి మహిపాల్‌రెడ్డి, పసుల సత్యనారాయణ, గురుశ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జిల్లా ఓబీసీ కో.ఆర్డినేటర్‌గా దేవరప్పుల ఐలయ్య

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కో.ఆర్డినేటర్‌గా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన దేవరుప్పుల ఐలయ్యని నియమించారు. అనంతరం ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గోదా రాహూల్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా కో.ఆర్డినేటర్‌గా ఎన్నుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయనను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బీరలన ఐలయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏలగల రాజయ్య, మండల పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, మండల బీసీ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, నాయకులు సంపత్, గొప్ప కొండల్‌రెడ్డి, పసుల సత్యనారాయణ పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి కార్యక్రమంతో మారుతున్న తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

*మోతె, జూన్ 19, ప్రభాతవార్త:*

మన ఊరు మన బడి పథకంలో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని, కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మోతె మండలంలోని నామవరం ఉన్నత పాఠశాలలో అభివృద్ధికి 33 లక్షలు, ఉర్లుగొండ ఉన్నత పాఠశాలలో 70 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు 6 లక్షలు, తుమ్మగూడెం 38 లక్షలు, రావికుంట తండా 6 లక్షలు, కూడలి 6.80 లక్షల రూపాయల మొత్తంగా ఆయా పాఠశాలకు ఒక కోటి 95 లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల అదరపు గదులు మౌలిక సదుపాయాల కోసం నిర్మించిన పాఠశాలను మన ఊరు మన బడి మొదటి విడతలో చేపట్టిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకవర్గాల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు పోయామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యారంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి పేద మద్య తరగతి వర్గాల



పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు అని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మానవళి మానుగడకు చెట్లు ఎంతో అవసరం

## -ఘనంగా తెలంగాణ హరితోత్సవం

*మిర్యాలగూడ క్రైం, జూన్ 19 ప్రభాతవార్త*

తెలంగాణకు మణిహారం హరితహారమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం సందర్భంగా సోమవారం మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్, వెంకటాద్రిపాలెం, తక్కెళ్లపాడ్ గ్రామాలతో పాటు ఈదుగూడె చౌరస్తా, ఎస్సార్‌పెట్రోల్‌బంక్ ప్రక్కన గల స్నేహవెంచర్లో జరిగిన మెగా హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు హాజరై మొక్కలు నాటారు. అనంతరం బాదలాపురం క్రాస్‌రోడ్డులో గల బిఎల్‌అర్‌ఫంక్షన్‌హాల్ ఎదుట అటవీశాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితహారం ఎగ్జిబిషన్‌ను సందర్శించి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నర్సరీలో ఏర్పాటు చేసి పలు రకాల మొక్కలు పెంచుతున్నారన్నారు. మానవళి మానుగడకు చెట్లు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, అర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎంపిపి నూకళ సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, వైస్ఎంపిపి అమరావతి సైదులు, మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబునాయక్, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా, ఎస్ఐలు



రామకృష్ణ, లావణ్య, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు ఏడుకొండలు, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), వెంకటాద్రిపాలెంలో సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, ఎంపిటిసి సుజాతబాలునాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, అయా గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, బిఅర్ఎస్ నాయకులు, అటవీశాక అధికారులు, ఎన్‌సిసి క్యాడెట్లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షలు, గీతకార్మికులు, గ్రామ ప్రజలు పెద్ద తదితరులు పాల్గొన్నారు.

# చెట్లతోనే మానవాళికి మనుగడ

*కొండమల్లేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త*

చెట్లు మానవాళి మనుగడకు తోడ్పడతాయని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవం మండల కేంద్రంలోని క్రీడాప్రాంగణంలో జరిగింది. వైస్ఎపంపి కాసర్ల వెంకటేశ్వర్లు ఉపాధి కూలీలతో కలిసి 300మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బంగారు తెలంగాణ వైపుకు అడుగులు వేస్తుందన్నారు. చెట్లు నాటడం, వాటి సంరక్షణ మనకు ఎంతో మేలు జరుగుతుందని సకాలంలో వానలు కురవాలన్న మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని జీవించాలన్నా చెట్లు అవసరమన్నారు. అంతేకాకుండా భూమి మీద బతుకు ప్రతి జీవికి కావాల్సిన ఆక్సిజన్ అందిస్తాయని అన్నారు. చెట్లు మానవాళి మనుగడకు తోడ్పడతాయని అన్నారు. చెట్లను పెంచడం వాటి సంరక్షకు తోడ్పడటం మనందరి బాధ్యత అన్నారు. దీంతో పాటు కేశ్యాతండాలో కూడా సర్పంచ్



రమావత్ జ్యోతి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ చెట్లు నాటారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ బాలరాజరెడ్డి, తహశీల్దార్ మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గంధం సురేష్, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి, ఈవో వీరబాబు, కొడిదాల వెంకటయ్య, వరికుప్పల పాండు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల సంతకు బహిరంగ వేలం పాట వేయాలి

*కొండమల్లేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంతకు బహిరంగ వేలం పాట నిర్వహించాలంటూ గ్రామంలోని యువకులు సోమవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి వీరబాబుకు వినతిపత్రం అందజేశారు. గత ఐదు సంవత్సరాల క్రితం రద్దు చేశారని అయినా పశువులు ంతలో వాహనదారుల చిరు వ్యాపారుల నుంచి గ్రామ పంచాయితీ రషీదు లేకుండా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా తైబజార్ వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు 2016 నుంచి 2023 సంతతో వచ్చి డబ్బులు వివరాలు, సంతపై పాలకవర్గం చేసిన తీర్మాణం జీరాక్స్ కాఫీలను అందజేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బోడ అశోక్, బూడిద మల్లేష్, బూతరాజు లింగం, హబీబీత్ తదితరులున్నారు.

# మొక్కలే జీవకోటికి ప్రాణదారం: ఎంపీపీ నెమ్మాది బిక్షం

*పెన్‌పహాడ్, జూన్ 19, ప్రభాతవార్త:*



మొక్కలే జీవకోటి ప్రాణదారమని ఎంపీపీ నెమాది బిక్షం అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశబ్ద ఉత్సవాల్లో బాగంగా మండల కేంద్రలోని మండల పరిషత్ కార్యాలయం నుండి జర్నలిస్ట్ కాలనీ వరకు హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించగా అధికారులు, ప్రజా ప్రతినిదులతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సంకల్ప కృషి తోనే రాష్ట్రంలో 5 శాతం ఉన్న అటవీ సంపదను 40 శాతానికి పెంచారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వన సంపదను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ బానాల శ్రీనివాస్, ఎంఈఓ నకిరేకంటి రవి, ఎంపీఓ నరేష్, డిప్యూటి తహసీల్దార్ బాలెద్దు పద్మ, పీఎసీఎస్ చైర్మన్లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, ఏఓ క్రిష్ణ సందీప్, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, అనంతారం సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం గీతకార్మికుల సంక్షేమ కోసం కృషి

*తక్కెళ్లపాడ్(మిర్యాలగూడరూరల్), జూన్ 19 ప్రభాతవార్త*



గీత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ధి వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర హరితోత్సవ కార్యక్రమాన్ని మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ మిర్యాలగూడ సిఐ నజీర్‌పాషా అధ్వర్యంలో 400 ఖర్జూర మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన హరితహారం కార్యక్రమం దేశంలోనే గుర్తింపు పొందిందని, గతంలో చేపట్టిన హరితహారం ద్వారా నాటిన మొక్కలతో అడవులశాతం పెరిగిందన్నారు. కాలుష్య రహిత సమాజమే లక్ష్యంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మొక్కలు నాటి వాటిని సరంక్షించాలన్నారు. గీత వృత్తి దారుల సంక్షేమం కోసం ప్రభుత్వం తాటి ఈత మొక్కలు నాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపిపి నూకళ సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్, గీత కార్మికులు, ఎక్సైజ్ ఎస్ఐలు రామకృష్ణ, లావణ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*కొండమల్లేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు గుర్రపుతండా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ సేవానాయక్ ఆధ్వర్యంలో భావి భారత ప్రధాని, ఎఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.

# చెట్లు మానవ మనుగడకు ప్రాణధారం

*తుంగతుర్తి 19 ప్రభాతవార్త*

చెట్లు మానవ మనుగడకు ప్రాణధారమని అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని గానుగుబండ, బండరామారం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పచ్చదనాన్ని సంతరించుకోవడం సిఎం కెసిఆర్ పుణ్యమేనని ముందు చూపుతోనే రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని అందులో భాగంగానే హరితహారం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొక్కలు నాటి సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విరివిగా చెట్లు నాటడం వల్ల పర్యావరణ సమతౌల్యం కావడంతో పాటు వర్షాలు కురుస్తాయని అన్నారు.



ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భీమ్‌సింగ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, సర్పంచ్‌లు ప్రణీత జయచందర్‌రెడ్డి, యాకు నాయక్, విరోజి, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, నాయకులు. ప్రజలు పాల్గొన్నారు.

# హరితహారం దేశానికి దిక్సూచి: చైర్మన్

*ఆలేరు, జూన్ 19, ప్రభాతవార్త:*

హరితహారం దేశానికే దక్సూచి అని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు లో బాగంగా హరితహారం వేడుకలను పురస్కరించుకొని సోమవారం స్థానిక 6వ వార్డు కమ్మగూడెంలో అధికారులతో కలిసి వెంచర్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మానవత మనుగడకు అడవులే కారణమని జీవనాధారం అని తెలంగాణ రాష్ట్రం వచ్చిన అనంతరం 9 వసంతాలు పూర్తి చేసుకొని పదవ సంవత్సరం హరిత దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహార పథకాన్ని 9 ఏళ్ల కిందట శ్రీకారం చుట్టారన్నారు. అద్బుతంగా హరితహారం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి వెంకటేష్, మాదవి, వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, కోఆప్షన్ మెంబర్ సీసా రాజేష్, బాస్కర్‌రెడ్డి, కమిషనర్ చక్రపాణి, మున్సిపల్ సిబ్బంది,



బాల కుమార్, యాదగిరి, ఉపేందర్, బాలసిద్దులు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తొందరపడి పత్తివిత్తనాలు వేయవద్దు

## మండల వ్యవసాయాధికారి సైదానాయక్

*మాడ్గులపల్లి, జూన్ 19 ప్రభాతవార్త*

నైరుతి రుతుపవనాల ప్రవేశం ఆలస్యం అయ్యే అవకాశం ఉండటం వలన రాబోయే రెండురోజులపాటు ఎండలు, వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని రైతులు తొందరపడి పొడి దుక్కిలో పత్తి విత్తనాలు విత్తుకోవద్దని మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రెండు మంచి వర్షాలు (60మి.మీ) కురిసిన తర్వాత భూమి చల్లబడి అనుకూలంగా మారిన తర్వాతనే పత్తి పంట విత్తుకోవాలని ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో 38 నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు. ఈవేడికి విత్తిన విత్తనాలలో మొలకశాతం తగ్గుతుందన్నారు. దీంతో విత్తనాలు వృథా అయిపోయి సాగు ఖర్చు పెరుగుతుందని నీటి సౌకర్యం కింద పత్తి విత్తిన రైతులు ప్రస్తుతం వీస్తున్న వేడిగాలులు, ఉష్ణోగ్రతల ప్రభావం వలన భూమి తొందరగా ఆరిపోవడం, మొక్కల పెరుగుదల లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు తొందరపడి పత్తి విత్తనాలు విత్తుకోవద్దని పత్తిపంటను జూలై 15వరకు విత్తుకోవచ్చునని ఇలాంటి వర్షాలు తక్కువగా ఉన్న



పరిస్థితుల్లో విత్తడం ఆలస్యం అవుతున్న ఈపరిస్థితుల్లో, తేలిక నేలల్లో మొక్కల సాంద్రత పెంచుకొని దగ్గర దగ్గరగా విత్తుకోవడం మంచిదని ఆయన సూచించారు.

# బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా దయ్యాల సంపత్

*ఆలేరు, జూన్ 19, ప్రభాతవార్త:*

ఆలేరు మున్సిపల్ పరిదిలో 11వ వార్డుకు చెందిన దయ్యాల సంపత్ సన్ ఆఫ్ నర్సయ్యకు డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తన నివాసంలో సోమవారం రోజున ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేకు డిసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేస్, పత్తి వెంకటేష్, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ నాకిచ్చిన బాద్యత నమ్మకంగా కొనసాగిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# రోగులకు పండ్లు పంపిణీ

*ఆలేరు, జూన్ 19, ప్రభాతవార్త:*



బారతజాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అద్యక్షులు, రాహుల్‌గాందీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సోమవారం రోజున ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌లో ఎన్ఎస్‌యుఐ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మోరిగాడి సాయిరాం, కుండే శివ, ముక్కరాజు, బెదరకోట ఆకాష్, సంగి జేశ్వంత్, సన్నీ, చంటి, వినయ్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్ష ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

## వేములపల్లి ఎస్ఐ ఎన్.శ్రీను

*వేములపల్లి, జూన్ 19 అక్షరదీక్ష:*



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తించి మొక్కలను నాటి సంరక్షించాలని వేములపల్లి ఎస్ఐ ఎన్.శ్రీను అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం దశాబ్ధి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్‌తో కలిసి మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# నేడు ఎమ్మెల్యే రాక

*శాలిగౌరారం 19 ప్రభాతవార్త*

తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ మంగళవారం మండలంలో పర్యటించనున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న పిఏసిఎస్ భవనానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన విద్యా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

# పోటు పద్మావతి మృతి బాధాకరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

*మోతె, జూన్ 19, ప్రభాతవార్త:*



పోటు పద్మావతి మృతి భాదాకరమని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని అన్నారి గూడెం గ్రామానికి చెందిన ఎంపీటీసీ పోటు బాలు తల్లి పద్మావతి మృతదేహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సర్పంచులు గుండాల గంగులు, రమేష్, బాబు, ఎంపీటీసీ మదుసుదన్‌రెడ్డి, గ్రామశాఖ అద్యక్షులు రవి, మదుసుదన్‌రెడ్డి, నాయకులు మిక్కిలి నేని సతీష్, గుండాల వీరస్వామి, నర్సి రెడ్డి, యువత అద్యక్షులు పాషా తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీగా చీనా నాయక్

*శాలిగౌరారం 19 ప్రభాతవార్త*

వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన సెక్రటరీగా చీనా నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఇన్‌చార్జి సెక్రటరీగా పనిచేసిన వెంకట్‌రెడ్డి బదిలీపై వెళ్లడంతో తాను బదిలీపై ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ మామిడి



తేజస్వి, పిఏసిఎస్ చైర్మెన్ తాళ్లూరి మురళి, ఏఎంసి వైస్ చైర్మెన్ గుజిలాల్ శేఖర్‌బాబు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలి

## జిల్లాలో 7.50 కోట్ల మొక్కలు నాటాం

## హరిత దినోత్సవంలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



ప్రభాతవార్త, సూర్యాపేట : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలనిస్తుందని, భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లలో జిల్లాలో 7.50 కోట్ల మొక్కలు నాటినట్లు, రాష్ట్ర వ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటగా చెట్లుగా మారి ఆక్సిజన్‌తో పాటు ఆహ్లాదాన్ని అందిస్తున్నాయన్నారు. తొమ్మిదో విడత హరితహారంలో భాగంగా ఒక్క రోజే పెద్ద ఎత్తున మొక్కలు నాటినట్లు, వర్షాలు పడిన అనంతరం కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామన్నారు. 2014కు ముందు అటవీ శాఖకే పరిమితమైన మొక్కలు కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత హరితహారాన్ని ప్రవేశపెట్టి ఉద్యమంగా చేపట్టారన్నారు. ప్రకృతి పునరుజ్జీవనాన్ని తెలంగాణ సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందేలా చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. నేడు వచ్చిన తెలంగాణగా దట్టమైన చెట్లతో చూడముచ్చటగా ఉన్నదన్నారు. ధ్వంసమైన అడవులను పునరుద్ధరించడం, సకల జీవరాశులను సంరక్షించడానికి హరితహారం తోడ్పడిందన్నారు. తక్కువ కాలంలో దేశంలో అత్యధిక గ్రీన్ రెవల్యూషన్ సాధించిన రాష్ట్రం తెలంగాణ అన్నారు. మానవుడి ఆయు: ప్రమాణాలు తగ్గడానికి ప్రధాన కారణం పర్యావరణ కాలుష్యం అన్నారు. చెట్లను పెంచడం ద్వారానే ఉష్ణోగ్రతలను తగ్గించవచ్చన్నారు. భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదని, మంచి వాతావరణం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి, కౌన్సిలర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి జూన్ 19 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లాభసాటి పంటలపై రైతులు దృష్టి సారించాలి : జిల్లా ఉద్యాన అధికారి శ్రీధర్‌గౌడ్



నాగారం 19 ప్రభాతవార్త : నీటి వసతి గల రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక లాభాలు గడించాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి బెల్లంకొండ శ్రీధర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోపాలపురంలో హరితోత్సవంలో భాగంగా పులుగురి రాజేశ్వరి బలరాంరెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు ఒక ఎకరం వరి సాగు చేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవచ్చును. ఆయిల్ ఫామ్‌ను ఒకసారి నాటుకుంటే 30 సంవత్సరాల వరకు దిగుబడి నిస్తుందని నాటిన నాలుగో సంవత్సరం తర్వాత పంట కోత మొదలై ప్రతి నెల పంట దిగుబడి వస్తుందన్నారు. ఒక ఎకరంలో సగటున ఎనిమిది నుంచి పది టన్నుల దిగుబడి వస్తుందన్నారు. సంవత్సరం వయసున్న మొక్కలను త్రికోణకార పద్ధతిలో గాని చతురస్రాకార పద్ధతిలో గాని నాటుకోవాలని రెండు ఫీట్ల లోతు గుంతలు తవ్వాలని ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చని అన్నారు. మొదటి మూడు సంవత్సరాల వరకు వివిధ రకాల అంతర పంటలు సాగు చేసుకోవాలని నాలుగో సంవత్సరం పంట మొదలవుతుందని చెప్పారు. ప్రభుత్వం నుండి రాయితీ కింద మొక్కలను మరియు బిందు సేద్య పరికరాలు అందించడం జరుగుతుందని బిందు సేద్య పరికరాలు రాయితీ క్యాటగిరిని బట్టి 80 శాతం నుండి 100 శాతం వరకు రాయితీ పొందవచ్చు అన్నారు. మొక్కలు పెంచుకున్నందుకు గాను యజమాన్య చర్యల కింద ఎకరానికి రూ.2100, అంతర పంట సాగు చేసినందుకు గాను ఎకరానికి రూ.2100 చొప్పున మొత్తం రూ.4200 నాలుగు సంవత్సరాల పాటు రాయితీ డబ్బులు రైతు అకౌంట్‌లో వేస్తామన్నారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు గాని, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెనీ వారిని కలిసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ జిల్లా అధికారి వీరకుమార్, ప్రాంతీయ ఉద్యాన అధికారులు కన్న జగన్, స్రవంతి, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ తెలంగాణ డివిజన్ మేనేజర్ యాదగిరి, జిల్లా మేనేజర్ హరీష్, ఫీల్డ్ అధికారులు శశికుమార్, రంగు ముత్యంరాజు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు సైదులు, అఖిల్, నరేష్, రైతులు జలేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సోమయ్య, బలరాంరెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి : జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



హాలియా, ప్రభాతవార్త, జూన్ 19 :ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీ సంఘం పరిధిలోని అలీనగర్ రెండవ వార్డు ఎస్ఎస్‌పీ కాల్వ కట్ట పక్కన ఉన్న ఎకరం 20 గుంటల స్థలంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పర్యావరణ సమతుల్యత పెంచి ఆకుపచ్చ, ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హరిత హారం కార్యక్రమం ప్రారంభించారన్నారు. 9 విడతలుగా నిర్వహించిన హరిత హారం కార్యక్రమంలో రాష్ట్రంలో కోట్లాది మొక్కలను నాటి పచ్చదనం పెంపొందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలను నాటాలన్నారు. అంతకు ముందు భారీ ర్యాలీ నిర్వహించి మున్సిపాలిటీ చైర్పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డిలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రత్యేక అదికారి రాజ్‌కుమార్, 1వ వార్డు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, 3వ వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాసులు, 11వ వార్డు కౌన్సిలర్లు వర్ర వెంకటరెడ్డి, కోఆప్షన్ సభ్యులు చాపల సైదులు, డిపార్ట్‌మెంట్ అధికారులు, పురప్రముఖులు, మహిళా సంఘ సభ్యులు, ఆర్‌పీలు, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్తలో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్గొండ జిల్లా : మునుగోడు, చండూరు టౌన్, రూరల్

సూర్యాపేట జిల్లా : హుజూర్‌నగర్, టౌన్, రూరల్, అడ్డగూడూరు

యాదాద్రి భువనగిరి జిల్లా : భువనగిరి రూరల్, చౌటుప్పల్ రూరల్, రాజాపేట

సంప్రదించాల్సిన చిరునామా

జె.వెంకటరత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364